RNI NO. TELTEL/2022/83470
manasakshi.in

# మనసాక్షి
మీకోసం
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : మల్లె నాగిరెడ్డి

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 2. సంచిక :226 | శుక్రవారం 10 మే 2024 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in

## ఎన్నికల వేళ.. ఆర్టీసీ బస్సులన్నీ ఫుల్!

హైదరాబాద్,**మనసాక్షి:** ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో.. ప్రయాణికుల రద్దీ పెరగడంతో హైదరాబాద్ నుంచి తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు టీఎస్ఆర్టీసీ పెద్దసంఖ్యలో ప్రత్యేక బస్సులు నడుపుతోంది. ఏపీకి ఇప్పటికే ప్రకటించిన బస్సుల్లో సీట్లన్నీ రిజర్వ్ అయిపోయాయి. దీంతో టీఎస్ఆర్టీసీ గురువారం అదనంగా మరో 160 సర్వీసులను ఆన్‌లైన్‌లో పెట్టింది. తెలంగాణ జిల్లాలకు వెయ్యికి పైచిలుకు బస్సులు నడిపేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈనెల 10, 11, 12 తేదీల్లో టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపిస్తోంది. ఈ మూడు రోజుల్లో తెలంగాణ జిల్లాలకు 1,400 సర్వీసుల్ని సిద్ధం చేస్తున్నట్లు ఆర్టీసీ అధికారి ఒకరు 'ఈనాడు'కు తెలిపారు. హైదరాబాద్‌లో ఎంజీబీఎస్, జేబీఎస్‌లతోపాటు ఆరాంఘర్, ఉప్పల్, ఎల్బీనగర్ ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు బయల్దేరేలా ఏర్పాట్లు చేశామన్నారు. నిజామాబాద్, కరీంనగర్, నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్, వరంగల్ తదితర ప్రాంతాలకు డిమాండ్‌కు అనుగుణంగా బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. ఆర్టీసీలో గతంతో పోలిస్తే బస్సుల సంఖ్య తక్కువగా ఉంది.







## ఈసీ ఉత్తర్వులపై ఒకరోజు స్టే

అమరావతి: రైతులకు పెట్టుబడి రాయితీ (ఇన్‌పుట్ సబ్సిడీ), విద్యా దీవెన, చేయూత, ఆసరా, ఈబీసీ నేస్తం పథకాల నిధులను ఈ నెల 11 నుంచి 13వ తేదీ వరకు లబ్ధిదారులకు జమచేయవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. మరోవైపు ఈ నెల 13న ఓటింగ్ ముగిసేవరకు ఈ పథకాలకు సంబంధించిన నిధులను జమచేయవద్దంటూ ఈసీ ఈనెల 9న ఇచ్చిన ఉత్తర్వులను 10 వరకు తాత్కాలికంగా పక్కనపెట్టింది. నిధుల పంపిణీకి ఏవిధంగాను ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం చేయవద్దని స్పష్టం చేసింది. ఎన్నికల సంఘం జారీ చేసిన ప్రవర్తన నియమావళిని అతిక్రమించేలా వేడుకలు నిర్వహించవద్దని.. నేతల జోక్యం లేకుండా చూడాలని తేల్చిచెప్పింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ గురువారం రాత్రి ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులిచ్చారు. ప్రధాన వ్యాజ్యాలపై కౌంటర్ వేయాలని ప్రతివాదులను ఆదేశించారు. విచారణను జూన్ 27కి వాయిదా వేశారు.

ఈ నెల 13న పోలింగ్ తేదీ ముగిసే వరకు పెట్టుబడి రాయితీ, విద్యా దీవెన, చేయూత, ఆసరా, ఈబీసీ నేస్తం పథకాల సొమ్ము రూ.14,165 కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమచేయకుండా నిలువరిస్తూ 9న ఈసీ తీసుకున్న నిర్ణయాన్ని, అంతకు ముందు ఈసీ జారీచేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ హైకోర్టులో పలువురు వ్యాజ్యాలు దాఖలు చేశారు. వీటిపై గురువారం హైకోర్టులో సుదీర్ఘ విచారణ జరిగింది. 13వ తేదీ తర్వాత జమచేస్తే అభ్యంతరం లేదు: ఈసీ తరఫు సీనియర్ న్యాయవాది

ఈసీ తరఫున సీనియర్ న్యాయవాది అవినాష్ దేశాయ్ వాదనలు వినిపించారు. పోలింగ్ ఈ నెల 13తో ముగుస్తుందని, ఆ తర్వాత రోజు రైతులకు పెట్టుబడి రాయితీ, విద్యా దీవెన, చేయూత, ఆసరా, ఈబీసీ నేస్తం పథకాల నిధులను జమచేస్తే అభ్యంతరం లేదన్నారు. ఎన్నికల ప్రక్రియ (జూన్ 6) ముగిసే వరకు నిధులను జమచేయవద్దని గతంలో నిర్ణయం తీసుకున్నామని, రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సమర్పించిన వివరాలను పరిశీలించాక పోలింగ్ ముగిసిన మరుసటి రోజు జమచేయవచ్చుని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సమాన అవకాశాలు దెబ్బతీయకుండా, లబ్ధిదారులను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.





# భారత్ ఆత్మపై బీజేపీ దాడి

ఎన్నికలు వచ్చినప్పుడుల్లా బిజెపికి రాముడు గుర్తొస్తాడు

నోట్ల రద్దు అదానికోసం చేశాడు..

నరేంద్ర మోడీ, అమిత్ షా ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారు.

ఈ దేశంలో శక్తి దొరికింది అంటే రాజ్యాంగం ఉండబట్టే..

**రాజ్యాంగాన్ని మార్చుతామని, రిజర్వేషన్లను రద్దు చేస్తామని భాజపా, ఆర్ఎస్ఎస్ బహిరంగంగా ప్రకటనలు చేస్తూ పేదప్రజలు, దేశం ఆత్మపై దాడికి పాల్పడుతున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు.**

## ఐఐటి అడుగుతే గాడిద గుడ్డు ఇచ్చాడు మోడీ


2 లో

తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మీ ముఖ్యమంత్రి ఉన్నారు.3000 మంది మీకోసం పనిచేస్తున్నారనీ,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ దొరుకుతుంది.

10 లక్షల ఇన్సూరెన్స్ ఆరోగ్య భీమా,

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,

200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,

రైతు భరోసాగా మొదటి వాయిదా దాన్ని విడుదల చేయడం జరిగింది.

పోడు భూముల సమస్యల కు సత్వర న్యాయం చేస్తాం అంటూ,

ఆగస్టు 15 నాటికి 2 లక్షల రుణమాఫీ దొరుకుతుంది.

ఢిల్లీలో నేను మీకు సైనికుల పహార కాస్తున్న అన్నారు.

సి ఎం రేవంత్ రెడ్డి..

# వికసిత్ కాదు.. విఫల భారత్!



**కరీంనగర్,మనసాక్షి:** "మోదీ పదేపదే చెప్పే వికసిత భారత్.. విఫల భారత్ అయింది. సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్ కూడా సత్యనాశ్ అయింది" అని భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్వజమెత్తారు. గురువారం రాత్రి కరీంనగర్‌లో కరీంనగర్ భారాస లోక్‌సభ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ చౌక్‌లో కేసీఆర్ మాట్లాడుతూ పదేళ్ల మోదీ పాలనతో పాటు, నాలుగు నెలల కాంగ్రెస్ పాలనపై మండిపడ్డారు. "ఇప్పటికే మోదీ పాలనలో దేశం నాశనమైంది.. ఇంకా ఇలాగే కొనసాగితే సర్వనాశనమవుతుంది. మాట్లాడితే పాకిస్థాన్, పుల్వామా అంటారు. భాజపా భావోద్వేగంతో మత విద్వేషాలు రెచ్చగొడుతూ మనతో ఆటలాడుతోంది. ఇది ఇలాగే కొనసాగితే దేశం ఆగమవుతుంది. పదేళ్ల కిందట మోదీ ప్రధాని అయ్యారు. 150 హామీలిచ్చారు. ఏ ఒక్కటీ నెరవేర్చలేదు. 14 మంది పీఎంలు కలిసి రూ.51 లక్షల కోట్ల రుణాలు తీసుకుంటే... ఒక్క మోదీయే రూ.105 లక్షల కోట్ల అప్పు చేశారు. కార్పొరేట్ సంస్థలకు రుణాలు మాఫీ చేశారు. రైతులను మాత్రం రాచి రంపాన పెట్టారు. విద్యాచట్టం ప్రకారం ప్రతి జిల్లాకు నవోదయ ఇవ్వాలి. కానీ తెలంగాణకు ఇవ్వలేదు. దీనికోసం 150 ఉత్తరాలు రాశాను. 157 వైద్యకళాశాలలు అంతటా ఇచ్చి రాష్ట్రానికి మంజూరు చేయలేదు. కొత్త ప్రాజెక్టులకు జాతీయ హోదా రాలేదు. పైగా రైతుల మోటార్లకు మీటర్లు పెట్టాలని నా మెడపై మోదీ కత్తి పెట్టారు. నన్ను చంపినా.. నా తల తెగినా మీటర్లు పెట్టనని చెప్పాను. రూ.5 వేల కోట్ల భారం పడినా భరించాం. గత లోక్‌సభ ఎన్నికల్లో నలుగురు భాజపా ఎంపీలు గెలిచి నాలుగు రూపాయల పని చేయలేదు. కరీంనగర్‌కు సంజయ్‌తో ఏమైనా లాభం జరిగిందా..? ఆయన మాట్లాడితే అది ఏ భాషనో అర్థం కాదు.

**"మోదీ పదేపదే చెప్పే వికసిత భారత్.. విఫల భారత్ అయింది. సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్ కూడా సత్యనాశ్ అయింది" అని భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్వజమెత్తారు.**

## భావోద్వేగాలతో భాజపా ఆటలు

## హామీలతో కాంగ్రెస్ మోసం చేసింది

### రాష్ట్ర భవిష్యత్తు మనది

ఇప్పటికే మొన్నటి ఎన్నికల్లో దెబ్బతిన్నాం. ఇకముందు అలా జరగొద్దు! రాష్ట్ర భవిష్యత్తు మనది. కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠాన్ని చూపించింది. ఆరు గ్యారంటీలు 13 అంశాలు, 420 హామీలతో మోసం చేసింది. రాహుల్‌గాంధీ, మహిళా నాయకురాలు అల్కాలాంబా మహిళలకు రూ.2500 ఇస్తున్నామన్నారు. కానీ ఇస్తున్నారా..?కరోనా కష్టమొచ్చినా.. నోట్ల రద్దుతో ఇబ్బందులున్నా, రూ.30 వేల కోట్లు రుణమాఫీ చేశాం. 12 రోజులుగా బస్సు యాత్ర చేస్తున్నాను. ఎక్కడ అడిగినా

మిగతా 2లో

# కాంగ్రెస్‌కు ఏటీఎంలా రాష్ట్రం

### భాజపా 400 స్థానాల సాధనలో తెలంగాణ కీలకం

### 'భువనగిరి సభ'లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

భువనగిరి:,**మనసాక్షి:** ప్రస్తుత ఎన్నికలు ఓట్ ఫర్ జిహాద్, ఓట్ ఫర్ వికాస్‌లకు మధ్య.. కాంగ్రెస్ కుటుంబ సంక్షేమానికి, దేశ ప్రగతికి మధ్య.. రాహుల్ గాంధీ పిల్ల చేష్టలకు, మోదీ అభివృద్ధి గ్యారంటీలకు మధ్య జరుగుతున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. దేశంలో ఎక్కడ చూసినా మోదీ నినాదమే కనిపిస్తోందన్నారు. కాంగ్రెస్, భారాస, మజ్లిస్ పార్టీలు ముస్లింల బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతున్నాయని.. షరియత్, ఖురాన్ ఆధారంగానే తెలంగాణలో పాలన సాగుతోందని ఆరోపించారు. భువనగిరి భాజపా అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు మద్దతుగా గురువారం భువనగిరి పురపాలిక పరిధిలోని రాయగిరిలో నిర్వహించిన బహిరంగ సభలో అమిత్‌షా ప్రసంగించారు. ఇప్పటికే దేశంలో మూడు దశల ఎన్నికలు పూర్తి కాగా.. వాటిలో 200 స్థానాల్లో భాజపా గెలవబోతోందని, మొత్తంగా 400 స్థానాల సాధనలో తెలంగాణ కీలకమని అన్నారు.



**ప్రస్తుత ఎన్నికలు ఓట్ ఫర్ జిహాద్, ఓట్ ఫర్ వికాస్‌లకు మధ్య.. కాంగ్రెస్ కుటుంబ సంక్షేమానికి, దేశ ప్రగతికి మధ్య.. రాహుల్ గాంధీ పిల్ల చేష్టలకు, మోదీ అభివృద్ధి గ్యారంటీలకు మధ్య జరుగుతున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు.**

# భారత్ ఆత్మపై బీజేపీ దాడి



**నర్సాపూర్, మే 09,మన సాక్షి:**

దేశంలో ఉన్న వెనుకబడిన వర్గాలు దళితులు ఆదివాసీలు వెనుకబడ్డవాళ్ళు అందరి బాధ్యత సురక్షితంగా ఉంచే బాధ్యత రాజ్యాంగ నిర్వర్తిస్తుందనీ రాహుల్ గాంధీ అన్నారు. నర్సాపూర్ లో జనజాతరలో మాట్లాడుతూ

రాజ్యాంగం ఆవిర్భవించక ముందు ఈ దేశంలో దళితులకు అట్టడుగు వర్గాల వరకు ఎలాంటి హక్కులు ఉండేది కావు అని,ఈ దేశంలో శక్తి దొరికింది అంటే రాజ్యాంగం ఉండబట్టే నని,రాజ్యాంగం సామాన్యమైన పుస్తకం కాదు సామాన్యుల గొంతుక అని,

ఈ రాజ్యాంగం ఆవిష్కరించుకోవడానికి ఈ దేశంలో వేలాది లక్షలాదిమంది ప్రాణాలుఅర్పించి రక్తాన్ని ధారపోసి ఈ పుస్తకాన్ని రూపొందించారనీ,గాంధీ, నెహ్రూ, అంబేద్కర్ అందరూ సంవత్సరాల పాటు శ్రమ పడి ఈ పుస్తకాన్ని రూపొందించేందుకు కృషి చేశారు.ఇప్పుడు జరిగే సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి పెద్దపెద్ద నేతలు గొప్ప గొప్ప వేదికల మీద ఈ రాజ్యాంగాన్ని సమూలంగా మార్చేస్తామని బహిరంగ చెబుతున్నారనీ, ఈ దేశంలో ఎన్నికల రెండు సమూహాల మధ్య జరుగుతున్నాయనీ,రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే రేవంత్ రెడ్డి రాజ్యాంగాన్ని పరిరక్షించాలని చూస్తున్నారనీ,నరేంద్ర మోడీ, అమిత్ షా ఆర్ఎస్ఎస్ మిత్రులు రాజ్యాంగాన్ని మొత్తం మార్చాలని చూస్తున్నారు.రాజ్యాంగాన్ని పరిపూర్ణంగా పరిరక్షిస్తాంఏ శక్తి కూడా రాజ్యాంగాన్ని మార్చడం సమూలంగా తీసేయడంలో సాహసించలేదనీ,ఓటు వేసే అర్హత కేవలం రాజ్యాంగం కల్పించిందనీ,నరేంద్ర మోడీ కేవలం 20, 25 మందికి మాత్రమే దేశ ప్రయోజనాలు చేకూర్చాలని అనుకుంటున్నారనీ,దేశంలో ఉన్న పబ్లిక్ సెక్టార్ ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేస్తూరని, దేశంలో ఉండేటటువంటి పెట్టుబడి దారి వ్యవస్థను తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారనీ,రిజర్వేషన్లు తొలగించాలని కుట్ర జరుగుతోందనీ,ఈ సార్వత్రిక ఎన్నికల్లోప్రధానమైన యుద్ధం జరుగుతుందనీ,రిజర్వేషన్లు సమూలంగా తీసేయాలంటున్నారు.కానీ మేము ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత 50% రిజర్వేషన్లు ఇవ్వాలనుకుంటున్నాం అంటూదేశంలోనే ఆదివాసీలు, గిరిజనులు వెనుకబడిన వారికి , అద్భుతమైన ఫలితాలు సాధించే అవకాశం ఉంది.కనీసం 50 శాతం మంది వెనుకబడిన తరగతుల వారు ఉన్నారు,వారు15% దళితులు 8 శాతం మంది ఆదివాసలు ,15% మైనారిటీలు మిగతావారు జనరల్ క్యాటగిరి లో ఉన్నారు.వీరందరూ కలిపితే 90 శాతానికి సరి సమానమవుతారు.ఒక దృఢమైన నిర్ణయంతో తెలంగాణలో కుల గణనజరిగిందనీ,అదే విధంగా యావత్ దేశంలో కూడా కుల గణన చేయాలని సంకల్పంతో మీ ముందుకు సాగుతున్నాం అట్టు,దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, మైనార్టీలు సామాన్యులు దేశంలో ఎంత శాతం ఉన్నారనే విషయాన్ని వారికి తెలియాలి వాళ్ల శక్తి ఏంటో దేశానికి తెలియాలి అంటూ,రాజకీయ చైతన్యం రావాలని ఉద్దేశంతోనే ప్రయత్నం చేస్తున్నమని,రెండు శాతం మంది ఉన్న వాళ్ల చేతిలో దేశ సంపద ఉంది దని

వాళ్లే దేశాన్ని శాసిస్తున్నారనీ జనగణన, కులగన చేస్తే నిజమైన నిష్పత్తి బయటకు వస్తుందనీ వారు ఎంత శాతం ఉన్నారు వారి వాటా ఎంత అనేది అర్థమవుతుంది.నరేంద్ర మోడీ 10 సంవత్సర కాలంలో ఎయిర్పోర్టు, విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు దేశంలో ఉన్న పెద్దపెద్ద సంస్థలని అన్నీ కూడా ఆదని పరం చేస్తున్నాడు.

నరేంద్ర మోడీ 10 సంవత్సరాల పాలన కేవలం 20, 25 మంది మాత్రమే మిలీయనిర్లు, ట్రిలియనర్లు చేశారు. మేముచారిత్రాత్మకమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టేటువంటి ప్రయత్నం చేస్తున్నాంఅంటూ ఆ ప్రయత్నం కలలో కూడా మీరు ఊహించలేరనీ,

ప్రపంచంలో ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి పని ఇప్పటివరకు చేసి ఉండదని,ప్రపంచంలో ఉన్న ప్రతి దేశం కూడా మనం చేసే కార్యక్రమాలు చేయబోతుందనీదేశంలో ఉన్న ఎంతమంది పేదవారు ఉన్నారు వారందరికీ సంబంధించిన ఒక జాబితాను రూపొందించబడుతుంది.తెలంగాణలో మారముల ప్రాంతాల్లో గ్రామాలలో కూడా నేను వెళ్లడం జరుగుతుందనీ,ప్రతి పేదవాడి యొక్క పేరు చిరునామా మొత్తం ఆ జాబితాలో పొందుపరుస్తాం ,కార్మికులు ,కర్షకులు, రైతులు మైనార్టీలు దళితులు ఆదివాసీలు అందరికి సంబంధించి ఒక పరిపూర్ణమైన నివేదిక జాబితా రూపొందించబడుతుంది.ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళ పేరు ఎంపిక చేసుకోవడం జరుగుతుంది.ఏ మహిళ పేరు ఎంపిక చేసుకుంటామో ఆ మహిళ పేరు మీద బ్యాంకులో అకౌంట్ తీసి అందులో లక్ష రూపాయలు డిపాజిట్ చేయడం జరుగుతుందనీ,రాబోయే రోజుల్లో అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఉన్న మహిళల బ్యాంకులో 8500 కటాకట్ జమ చేయబడతాయి,చదువు కోసం, వైద్యం కోసం ప్రతి నెల 8500 రూపాయలు మీ అకౌంట్ లోకి రావడం జరుగుతుందనీ,

మహిళల అకౌంట్లోకి వస్తాయి.ఒక్క దెబ్బతో దేశంలో తెలంగాణలో పేదరికాన్ని సమూలంగా నిర్వహించడం జరుగుతుందనీ,భారతదేశంలో ఉన్న చిన్న చిన్న కంపెనీలు ఆ సరుకును తయారుచేస్తాయి.ఆ కంపెనీలో మీ పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయి.భారతదేశపు ఆర్థిక వ్యవస్థ మనం అప్పుడు ప్రారంభించబోతున్నాంఅని,

నరేంద్ర మోడీ కోట్ల మంది యువకులను నిరుద్యోగులుగా చేశాడు.నోట్ల రద్దు ఆదానికోసం చేశాడనీ, పెద్ద నోట్లు నిర్మూలించడం కోసం వారి ప్రయోజనాల కోసం చేశాడూ,

కొత్త పథకంతో మొదటి ఉద్యోగం పక్కా అనే నినాదంతో వస్తున్నాం.ఇండియా సర్కార్ ఏ సంఘటన కోసం మనం పోరాటం చేస్తున్నామొ ఆ ప్రభుత్వం జూన్ 7న వ్యవస్థీకృతం అవుతుందనీ.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్నాయి వాటి నరేంద్ర మోడీ ఇవ్వలేదనీ,

ఆగస్టు 15 లోపు నాటికి ఈ ఉద్యోగాలు అన్నిటిని భర్తీ చేయడం జరుగుతుందనీ,

రైతులను నరేంద్ర మోడీ చాలా వేధించాడు.కోటీశ్వరులు ,మిలియనిర్లరుణమాఫీ చేశారు కానీ రైతుల రుణమాఫీ చేయలేదనీ,మా ప్రభుత్వం వచ్చిన వెంటనే మొట్టమొదటి పని రైతుల యొక్క పరిపూర్ణమైన రుణమాఫీ చేయబోతున్నాం.మనం పండించేటువంటి ధాన్యానికి నరేంద్ర మోడీ సరైన వ్యవసాయ ఉత్పత్తులకు ఇవ్వాల్సిన ధర ఇవ్వడం లేదనీ, కనీస మద్దతు ధర వరికి, చెరుకు చట్టబద్ధమైన మద్దతుర ఇప్పించి తీర్థం .

మను రేఖ పథకంలో కార్మికులకు 250 రూపాయలు దొరుకుతుంది.ప్రభుత్వం వచ్చి తర్వాత మనురేకు పథకంలో భాగంగా దాని కార్మికులకు 450 రూపాయల ఇవ్వడం జరుగుతుంది.ఆశ ,అంగన్వాడి కార్యకర్తలకు వాళ్లకు వచ్చే సంపాదన దాన్ని రెట్టింపు చేస్తాంఅంటూ,దేశ సంపదను నరేంద్ర మోడీ కోటీశ్వరులకు ధనవంతులకు కుబేర్లకు ఇచ్చాడాని, అంత సొమ్మును మేము పేదల యొక్క బ్యాంక్ అకౌంట్ లో వేస్తాం అన్నారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని గాంధీ గారి స్వప్నం లో పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతిభారతీయుడు మీద ఉందనీ,రిజర్వేషన్ కాపాడుకోవాలి కార్మికులను కర్షకులను పేదవాళ్ళను కాపాడుకోవాలంటే రాజ్యాంగాన్ని మనం కాపాడుకోవాలి.

**రేవంత్ రెడ్డి మాట్లాడుతూ**

ఈ దేశంలో ఉన్న దళితులు, గిరిజనులు, ఆదివాసులు, మైనార్టీలు, విద్యార్థులు యువకుల గుండెచప్పుడు విని మెదక్ పార్లమెంట్లో నీలం మధును గెలిపించడానికి వారి అండగా నిలబడించడానికి రాహుల్ గాంధీ వచ్చారు.

మెదక్ పార్లమెంటు నియోజకవర్గం కి దేశ చరిత్రలో గొప్ప పేరు ఉంది.

ఆనాడు జనతా పార్టీ విఫలమై దేశ రాజకీయాలు అల్లకల్లోలమై దేశంలో ప్రభుత్వమే లేని అరాచకం తాండవిస్తున్న సందర్భంగా శ్రీమతి ఇందిరాగాంధీ 1980లో మెదక్ పార్లమెంట్ నుంచి ఎన్నికల్లో బరిలో దిగి అత్యధిక మెజార్టీతో గెలిచి ఈ దేశానికి ప్రధాన మంత్రిగా ఎన్నికయ్యారు .

ఆనాటి ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో 42 స్థానాలు ఉంటే ఏపీలో 41 స్థానాలు కాంగ్రెస్ పార్టీ ఈ గడ్డమీద మూడు రంగుల జెండాను ఎగిరేసి దేశానికి ప్రధాన మంత్రి అయ్యారు ఇందిరాగాంధీ.

ఆనాడు ఇందిరా గాంధీ ఈ ప్రాంతం ప్రాతినిధ్య వహించినప్పుడే ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందింది.

బి డి ఎల్, బిహెచ్ఇఎల్ పటాన్చెరువు లో పారిశ్రామిక వాడగా రామచంద్రపురం లో వచ్చిన పెట్టుబడులు శ్రీమతి ఇందిరాగాంధీ దేశ ప్రధానిగా ఉన్నప్పుడే మెదక్ జిల్లాకు పెట్టుబడులు వచ్చాయి.

ఈ రాష్ట్రానికి దేశానికి వేలాది పరిశ్రమలు మెదక్ ప్రాంతంలో ఉన్నాయంటే ఆనాడు ఇందిరాగాంధీ ఈ ప్రాంతం మీద మమకారం చూయించిదు,

మెదక్ ను అభివృద్ధి చేసింది కాబట్టి దేశంలో నుంచి ఇతర దేశాల నుంచి ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం వచ్చిన మెదక్ అక్కున చేర్చుకొని అవకాశాలు ఇస్తుంది.

ఆనాడు ఇందిరాగాంధీ ముస్కురాల చేతిలో తుపాకి తూటాలకు బలేనప్పుడు ఈ దేశ ప్రధానిగా మెదక్ పార్లమెంటు సభ్యురాలుగా వారు చివరి శ్వాస వరకు బొట్టు వరకు మన ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించారు ఇక్కడి నుంచి కీర్తిశేషులు అయ్యారు.గత 25 సంవత్సరాలుగా 1999 నుంచి 2024 వరకు ఈ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి బిఆర్ఎస్ చేతిలో మగ్గిపోయింది.అందుకే ఈ ప్రాంతానికి విముక్తి కలిగించే అవకాశం మీ చేతిలో ఉంది.బలహీన వర్గాల బిడ్డ నీలం మదుపు ఎన్నికల్లో ఆనాడు ఇందిరా గాంధీ ప్రాతినిధ్యం ఇచ్చిన ఈ పార్లమెంట్లో నీలం మదును కాంగ్రెస్ పార్టీ ఎన్నికల బరి లో నిలిపించారు.

బిజెపి నుండి నిలబడ్డ అభ్యర్థి మోడీ నుంచి కోట్ల రూపాయలు తీసుకువస్తానని దుబ్బాక ప్రజల చెవుల్లో పువ్వులు పెడితే శాసనసభ ఎన్నికల్లో బండకేసి కొట్టారు ఉప్పు వేసి పోసి పాతరేశారు.బిఆర్ఎస్ నుంచి నిలబడ్డ వెంకట్రామిరెడ్డి మల్లన్న సాగర్ , రంగనాయక సాగర్ ,,కొండపోచమ్మ సాగర్ కోసం వేలాది ఎకరాల భూములను వేలాల మంది రైతులు ముంచి వాళ్ల సొంత భూములను ప్రభుత్వం గుంజుకుంటుంటే వారికి సరైన నష్టపరిహారం ఇవ్వకుండా పోలీసుల బూట్ల కింద ఈ ప్రాంత రైతులను అణచివేసదు ,మన మీద అక్రమ కేసులు పెట్టి మన భూములు గుంజుకొని మన ప్రాంతం మీద ఆధిపత్యం వహిస్తున్న వెంకటరామిరెడ్డిని ఓడించాల్సిన బాధ్యత కేసిఆర్ కు హరీష్ రావుకు గుణపాఠం చెప్పాల్సిన బాధ్యత మెదక్ జిల్లా యువకుల మీద ఉంది ఈ ప్రాంత రైతుల మీద ఉంది.

వెంకట్రాంరెడ్డి ఆల్రెడీ ఎమ్మెల్సీగా ఉన్నాడు ,కెసిఆర్ కు హరీష్ రావుకు వందల కోట్ల రూపాయలు ఇస్తున్నాడనీ ,అందుకే కరీంనగర్ నుంచి వెంకట్రామిరెడ్డి తీసుకువచ్చి మెదక్ ఎన్నికల బరిలో ఉంచారు.మొత్తం మెదక్ జిల్లాలో పార్లమెంటు పరిధిలో ఒక్క మగాడు దొరకలేద అంటూ.కరీంనగర్ నుంచి వచ్చి మా భూములు తీసుకున్న వ్యక్తి రైతుల మీద కేసులు పెట్టి రైతులనుజైలు పంపిన వ్యక్తిని ఎంపీగా నిలబెట్టి ఈ మెదక్ జిల్లా రైతన్న అవమానిస్తున్నారనీ.ఢిల్లీ నుంచి గల్లి వరకు మీ సమస్యలు పరిష్కరించడానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుంది.మాదిగల, ఏబిసిడి వర్గీకరణ కోసం ముదిరాజులు గ్రూప్ నుంచి ఏ గ్రూప్ తేవడం కోసం. బిజెపి నరేంద్ర మోడీ రాజ్యాంగాన్ని మార్చాలని రిజర్వేషన్లు రద్దు చేయాలని కుట్ర జరుగుతోందనీ. దళితులను గిరిజనులు బలహీన వర్గాలకు వ్యతిరేకంగా కుట్ర చేస్తున్నది.రేపు జరగబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ బిజెపిని బొంద పెట్టాలి నీలంను గెలిపించాలఅన్నారు.ఎన్నికలు వచ్చినప్పుడల్లా రాముడు గుర్తొస్తాడు బిజెపికి,

బిజెపికి హనుమాన్ జయంతి గుర్తుకొస్తుంది లేకపోతే బతుకమ్మ బోనాలు గుర్తొస్తాయనీ.బిజెపి వాళ్ళ కొత్తగా సాంప్రదాయం నేర్పుతున్నారు.దేవుడు గుడిలో ఉండాలి భక్తి గుండెల్లో ఉండాలనీ,పోలింగ్ బూత్ లో ఓట్ల కోసం అడుక్కునే బిచ్చగాళ్ళలాగా రాముడిని హనుమంతును వాడుకున్నారంటే మిమ్మల్ని ఆ దేవుడు కూడా క్షమించడని బిజెపి వాళ్లకు సూటిగా విమర్శిస్తూ,కెసిఆర్ బస్సు యాత్ర చూస్తుంటే తిక్కలోడు తిరుణాల పోతే ఎక్కడానికి దిగడానికి సరిపోతుందటనీపెద్దలు మదన్ రెడ్డిని ఏదేదో అని పోయాడట చంద్రశేఖర రావు వయసు మీద పడ్డది కేసీఆర్ ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోఅని,

ప్రజలను బండకేసి కొట్టారనీ ఈ ప్రాంత ప్రజలు నిన్ను తిరస్కరించారనీ అన్నారు.

రేపు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మీ అభ్యర్థికి డిపాజిట్లు కూడా గల్లంతవుతుందనీ,

అది నర్సాపూర్ నుంచి పునాదులు పడతాయి బి అర్ ఎస్

ఓడగొడతారు.ఎన్నికల్లో ఈ దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది అభివృద్ధి పనులు చేపడుతుంది,నీలం ఎన్నికల్లో గెలిపించండి ఈ ప్రాంతానికి మేలు జరుగుతుందనీ ,

సోనియాగాంధీ ఖమ్మంలో బయ్యారం ఉక్కు కర్మాగారం ఇచ్చారు .

మోడీ మనకు ఖమ్మంలో ఉక్కు కర్మాగారం అడిగితే మనకు మోడీ ఇచ్చింది గాడిద గుడ్డు .

వరంగల్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ అడిగితే మోడీ మనకు ఇచ్చిన గాడిద గుడ్డు ,

ఐఐటీ అడుగుతే గాడిద గుడ్డు గాడిద గుడ్డు ఇచ్చదు ,

మోడీకి కర్ర కాల్చి వాత పెట్టాలి.బిజెపి ఏమిచ్చింది ,మోడీ ఏం తెచ్చాడుబిజెపి ఏమిచ్చింది మోడీ ఏం తెచ్చాడు అనే నినాదాలు చేయించారు.గాడిద గుడ్డు ఇచ్చిన బిజెపికి కర్రు కాల్చి వాతపెట్టి ఎన్నికల్లో నీలం మదును లక్ష మెజార్టీతోఎంపీగా గెలిపించాలిదీనికి సిద్ధమ ఆని ప్రశ్నిస్తూ అన్నాడు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖామంత్రి దామోదర్ రాజనర్సింహ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, మదన్ రెడ్డి, జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ నాయకులు చిలుమూల సుహాసిని, శేష సాయి రెడ్డి, కరుణాకర్ రెడ్డి, హంసిబాయి, మండల అధ్యక్షులు మల్లేశం, మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, పల్లె జయశ్రీ, సుజాత సత్యం, రాష్ట్ర మైనార్టీ ఎం ఏ హకీం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వికసిత్ కాదు.. విఫల భారత్!

కాంగ్రెస్ చేసిందేమీ లేదంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఏదో జరిగిందని ఆగం చేశారు. నాడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా జలదృశ్యంగా కనిపించేది. 200 కి.మీ.ల మేర గోదావరి అమృతధారలా ప్రవహించేది. నేను ముఖ్యమంత్రి అయిన ఏడాదిన్నరలో కరెంట్ లోటులేకుండా ఇచ్చాం. ఇవన్నీ చూస్తుంటే నా కళ్లలో నీళ్లు వస్తున్నాయి. బాధ కలుగుతోంది. నాలుగైదు నెలల్లోనే ఇంత ఆగమెందుకైంది. రేవంత్‌రెడ్డి 5 ఎకరాలు పైబడిన వారికి రైతుబంధు ఇవ్వరట. దున్నినవారికి ఇస్తారట. వాళ్లనెలా గుర్తిస్తారు. రేషన్‌పై సన్నబియ్యం రావట్లేదు. బెల్ట్ దుకాణాలు రద్దు చేస్తామని చెప్పి చేయలేదు. పార్లమెంటు ఎన్నికల తరువాత ఈ ప్రభుత్వం ఉంటుందో.. ఊడుతుందో.. తెలియదు.! దళితబంధు హుజూరాబాద్‌లో 20 వేల మందికిచ్చాం. రూ.12 లక్షల చొప్పున ఇస్తామన్న కాంగ్రెస్ ఎందుకివ్వడం లేదు. కరీంనగర్, నిజామాబాద్‌లలో కాంగ్రెస్ మూడో స్థానంలో ఉంది. అందుకనే ముస్లిం మైనారిటీలు భారాసకు ఓటెయ్యాలి. మీరు కాంగ్రెస్‌కు ఓటు వేస్తే భాజపా గెలిచే ప్రమాదముంది” అని కేసీఆర్ అన్నారు. రోడ్‌షోలో కరీంనగర్ భారాస అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్, స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, కరీంనగర్ మేయర్ సునీల్‌రావు తదితరులు పాల్గొన్నారు. కేసీఆర్‌తో పాటు కరీంనగర్‌కు ఆయన మనుమడు హిమాన్షు వచ్చారు. బస్సులోనే ఉన్నారు.

## విద్యావంతులు, మేధావులు కాంగ్రెస్ పక్షాన నిలబడండి.

**దేశంలో చట్టాలు అమలు కావాలంటే కాంగ్రెస్ గెలవాల్సిందే.**
**సమాచార హక్కు మాజీ కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు.**



**నల్గొండ ,9మే, మనస్సాక్షి**

ఈ నెల 13 న జరిగే లోక్ సభ ఎన్నికల్లో విద్యావంతులు, మేధావులు కాంగ్రెస్ పక్షాన నిలబడి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నాయకత్వంలో అత్యధిక మెజార్టీ సాధించాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. నల్గొండ పట్టణంలోని లయన్స్ క్లబ్ భవనంలో సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు యర్రమాద కృష్ణారెడ్డి అధ్యక్షతన గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీనీ విజయపథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. రాష్ట్ర నాయకులు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, నల్లగొండ పురపాలక సంఘం చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు ,సమాచార హక్కు వికాస సమితి గౌరవ అధ్యక్షులు డాక్టర్ కాచాం సత్యనారాయణ మాట్లాడుతూ చట్టాన్ని నిర్వీర్యం చేసే పార్టీల పట్ల జాగ్రత్తగా వుండాలని, చట్టాన్ని తెచ్చిన, మద్దతు ఇచ్చే పార్టీ లకు సమాచార కార్యకర్తలు మద్దతుగా వుండాలని అన్నారు. రిటైర్డ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ పంచాయతీరాజ్ ఎం ఏ కరీం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ పాలన పారదర్శకత ఉండేందుకు ఆర్టిఐ చట్టాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని వారు తెలిపారు. నల్లగొండ పురపాలక వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, నల్గొండ జెడ్ పి టి సి వంగూరి లక్ష్మయ్య, సీనియర్ జర్నలిస్టు, రాష్ట్ర గౌరవ సలహా దారులు కోటగిరి దైవాధీనం ఇంజనీర్ కరీంలు మాట్లాడగా.ఈ కార్యక్రమంలో ఎంవీ గోనా రెడ్డి, గాదె వినోద్ రెడ్డి, ఖుర్షీద్ పాష, ముకుంద రెడ్డి, కౌన్సిలర్లలు పున్నా గణేష్, కరుణాకర్ రెడ్డి. సత్యనారాయణ, హేమలత, జిల్లా అధ్యక్షులు బైరు సైదులు,చిత్రం శ్రీనివాస్, బొగరీ రామకృష్ణ, శ్రీనివాస్, లక్ష్మి విద్యాసాగర్, అశోక్ రెడ్డి, కప్పల క్రాంతి, రమణ, నాగలక్ష్మి, చంద్ర కళ , బి వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మున్సిపల్ చైర్ పర్సన్ కాంగ్రెస్ లో చేరిక.

**నారాయణపేట టౌన్, మే 09, మనసాక్షి :**



జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. పేట మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు గందె అనసూయ చంద్రకాంత్ గురువారం ఉదయం సివిఆర్ భవన్ లో కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి మాజీ డిసిసి జిల్లా అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. చైర్ పర్సన్ గందె అనసూయ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలనొచ్చి పట్టణ అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ లోకి వచ్చామని అన్నారు. పేట అభివృద్ధి గురించి మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి దగ్గర చర్చించడానికి వెళ్తే అవహేళనగా చేసి కించపరిచే విధంగా మాట్లాడే మాజీ ఎమ్మెల్యే విధానాలు నచ్చక పట్టణ అభివృద్ధి కొరకుకాంగ్రెస్ పార్టీలోకి వచ్చామన్నారు. అలాగే మంగళవారం బిఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు కౌన్సిలర్లు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. పట్టణంలో టిఆర్ఎస్ పార్టీకి ఊహించని ఎదురుదెబ్బ తగిలినట్టు అయింది. ఆరుగురు కౌన్సిలర్లతోపాటు ఇద్దరి మాజీ కౌన్సిలర్లు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. పేట మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ఖాళీ అయినట్టు అయింది. మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి కి ఊహించని షాక్ తగిలింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హరి నారాయణ బర్తడే పుర కౌన్సిలర్లు ఎండి సలీం అమిరుద్దీన్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లో బండి వేణుగోపాల్ సరాఫ్ నాగరాజ్ యువ నాయకులు ఇంకో గౌడ్ అఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు పోలీస్ అధికారులు సిద్ధంగా ఉండాలి

## ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా జిల్లా పోలీస్

## జిల్లా ఎస్పి చందనా దీప్తి




**నల్లగొండ, మే 09 ,మనసాక్షి.**

పార్లమెంట్ ఎన్నికలు జిల్లాలో ఫ్రీ అండ్ ఫేర్ నిర్వహణే లక్ష్యంగా జిల్లా పోలీసు కార్యాలయంలో కేంద్రం బలగాల అధికారులు, జిల్లా పోలీసు అధికారులు ఎన్నికల నిర్వహణకు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలు,ఆయా విధులలో ఉన్న పోలీస్ అధికారుల బాధ్యతలు, చేపట్టవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ చందనా దీప్తి మాట్లాడుతూ ఈ నెల 13 న జరిగే పార్లమెంట్ ఎలక్షన్స్ సందర్భంగా పోలీసు అధికారులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణ మరియు క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ ముందు, ఎలక్షన్ రోజు, ఎలక్షన్ తర్వాత, తీసుకోవలసిన చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని, ఎలక్షన్స్ సందర్భంగా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు, పోలింగ్ కేంద్రాల దగ్గరా పాటించాల్సిన నియమాలను తెలియజేశారు. పోలీస్ అధికారులు ఎలక్షన్ సమయంలో సమస్యలు సృష్టించే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్ల దగ్గర 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల



లోపల ఎవ్వరినీ రానివ్వకూడదని ఓటు హక్కు వినియోగించుకోనే వారు పోలింగ్ కేంద్రాల కు ఎట్టి పరిస్థితిలో సెల్ ఫోన్లు, ఇతర హాని కలిగించే వస్తువులు తీసుకురాకుండా జాగ్రత్తగా తనిఖీ చేయాలని అన్నారు.రూట్ మొబైల్ అధికారులు డీ ఆర్ సి సెంటర్ నుండి ఈ వి మ్ లు తీసుకున్న నుండి పోలింగ్ స్టేషన్ కు వెళ్ళే వరకు, పోలింగ్ అనంతరం తిరిగి డీ ఆర్ సి సెంటర్ కు చేరేవరకు ఎట్టి పరిస్తితులల్లోనూ ఈ వి ఎమ్ లను వదిలి వెళ్లరాదన్నారు.ఏదైనా సమస్య వస్తె వెంటనే సంబంధిత అధికారులు సమాచారం అందించాలని అన్నారు. ఎన్నికల రోజు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మొబైల్ రూట్ లలో ఏదైనా ఇన్సిడెంట్ జరిగితే క్షణాలలో రూట్ మొబైల్ టీమ్ లు అక్కడకు చేరుకొని సమస్యను పరిష్కరించగలగాలి అని అందుకు లోకల్ ఎస్సై, రూట్ మొబైల్ ఇంచార్జి అధికారి కమ్యూనికేషన్ లో ఉంటూ కో ఆర్డినేషన్ చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ఆయా పోలీస్ స్టేషన్ పరిదిలో ఉన్న మొబైల్ రూట్ లను, వాటి పరిధిలో కి వచ్చే గ్రామాలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వివరాలను, ఆక్కడ నియమించిన పోలీస్ అధికారుల వివరాలను పరిశీలించి ఆయా రూట్ లలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఆయా పోలీస్ స్టేషన్ ల యస్.హెచ్.ఓ, మొబైల్ రూట్ ఇంచార్జి లు సంబంధిత రూట్ అధికారుల మొబైల్ నంబరు తప్పనిసరిగా ఉంచుకోవాలి అని ఏదైనా సమస్య వస్తె వెంటనే సమాచారం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐ బి ఆర్ న్ కమాండెంట్ పెమ్ తుండిక్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ బి. రాములు నాయక్,అడిషనల్ ఎస్పీ డిటీసీ రమేష్,యస్.బి డిఎస్పీ రమేష్, నల్లగొండ డిఎస్పీ శివ రామ్ రెడ్డి, దేవరకొండ డిఎస్పీ గిరిబాబు, మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, సైబర్ క్రైమ్ డిఎస్పీ లక్ష్మి నారాయణ,సిఐలు, ఎస్సైలు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# పాసిస్ట్ ఆర్ఎస్ఎస్,బిజెపి పార్టీని ఓడించండి డేవిడ్ కుమార్

**సూర్యాపేట,మే 09,మన సాక్షి:**




జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని ఏఐకెఎమ్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ పిలుపునిచ్చారు. దేశంలో 18వ సారి పార్లమెంటుకు జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా రాష్ట్రంలో మే 13న ఎన్నికలు జరగబోతున్నాయి అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో జరుగుతున్న ఈ ఎన్నికలు దేశ భవిష్యత్తును, మన బావీ జీవితాలను నిర్ణయించబోతున్నాయన్నారు.కేంద్రంలో మోడీ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రభుత్వ 10 సంవత్సరాల పాలనలో రాజ్యాంగం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, ప్రజలు, రాష్ట్రాల హక్కులపై దాడులు తీవ్రమయ్యాయఅని అన్నారు.కార్మికులు, రైతాంగం, దళితులు, ట్రైబల్స్, మహిళలు, ప్రతిపక్షాలు, ప్రతిపక్ష రాష్ట్ర ప్రభుత్వాలు, పార్లమెంటరీ సంస్థలు, మైనార్టీ, ప్రత్యేకంగా ముస్లింలపై తీవ్రంగా దాడులు సాగిస్తూ పాసిస్తూ రాజ్యాన్ని ఏర్పాటు చేసే ప్రమాదం ముంచుకొస్తుందనీ ఆవేదన వ్యక్తం చేశారు.మతం, కులం, భాషల పేరిట ప్రజల మధ్య విదేశాలను రెచ్చగొట్టి చీలికలు సృష్టిస్తుందన్నారు. దేశానికి ఫాసిస్టు ప్రమాదం పొంచి ఉన్నది అందుకే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని దాని భాగస్వామ్య పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐకెఎమ్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, పెద్దింటి రంగారెడ్డి, ఎం కనకారావు, సుంకురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పి నాగన్న, భయం లింగయ్య, దూదియా తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్..!

**మిర్యాలగూడ టౌన్, మే 09, మన సాక్షి:**



**తాళ్లగడ్డ నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు**

**గులాబీ తీర్థం పుచ్చుకున్న కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు**

మిర్యాలగూడలో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది.తాళ్లగడ్డ 2-వార్డు మాజీ కౌన్సిలర్, ఉద్యమకారులు గుడిసె దుర్గాప్రసాద్ తో పాటు 200 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాజీనామా చేశారు.గురువారం మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహ రెడ్డి సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు.వారిని మాజీ ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు.ఈ సందర్భంగా నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో, బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ప్రజలందరికీ న్యాయం జరిగిందన్నారు.గత ఎన్నికల్లో కాంగ్రెస్ అమలు కానీ హామీలను చూసి ప్రజలు మోసపోయారు అని, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని అధిక సీట్లలో గెలిపించడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు.అదేవిధంగా బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే 15 కోట్ల రూపాయలతో తాళ్లగడ్డ నందు 100 ఫీట్ల రోడ్డు మంజూరు చేశామన్నారు. 2 కోట్ల రూపాయలతో ధోబి ఘాట్, 5 కోట్ల 50 లక్షల రూపాయల నిధులతో వైకుంఠ ధామాన్ని నిర్మించామని తెలిపారు.కొంత మంది పదవులు అనుభవించి పార్టీలు ఫిరాయించారు అని, బిఆర్ఎస్ కార్యకర్తలు ఎవరు అధైర్య పడొద్దు అన్నారు.మళ్ళీ నూతన క్యాడర్ ను నిర్మించుకొని పార్టీను బలోపేతం చేసుకుందామని పిలుపునిచ్చారు. గతంలో దుర్గాప్రసాద్ కు టికెట్ ఇచ్చి గెలిపించుకున్నాం అని,రేపు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో దుర్గాప్రసాద్ కు టికెట్ ఇచ్చి మళ్ళీ గెలిపించుకుందామని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో శ్యామలమ్మ, నాగమ్మ, కోలా ఎల్లమ్మ, గుడిసె అశోక్, రాంరెడ్డి, నారన్న, కురివి వెంకన్న, రాంబాబు, సైదులు, రాపోలు శ్రీనివాస్, వేణుగోపాల్ రెడ్డి, ఇమ్రాన్, ఇర్ఫాన్, నాగేందర్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అన్నాభీమోజు నాగార్జున చారీ, వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ ఛైర్మన్ యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, యువనేత సిద్దార్థ, కౌన్సిలర్లు ఇలియాస్ ఖాన్, శ్యామ్ సుందర్ రెడ్డి, కమ్లి భిమ్లా నాయక్, బల్లెం అయోధ్య, వజ్రం, మాజీ కౌన్సిలర్లు మాజీద్, కరీం, రఘుయా రెడ్డి, షోయబ్, ఎర్ర శ్రీను, డివిపి సుబ్బారావ్, పునాటి లక్ష్మీ నారాయణ, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, నేరెళ్ళ శివ, నాగుల్, చోటు తదితరులు పాల్గొన్నారులి..

# ఘనంగా భీమిరెడ్డి నర్సింహారెడ్డి 16వ వర్ధంతి

**సూర్యాపేట,మే 09,మనసాక్షి:**



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు ఎంసీపీ ఐ యు పోలిట్ బ్యూరో సభ్యులు భీమిరెడ్డి నర్సింహ రెడ్డి చేసిన సాయుధ పోరాట చరిత్ర మరువ లేనిదని ఎంసీపీఐయు కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న అన్నారు. గురువారం భీమిరెడ్డి నర్సింహారెడ్డి 16 వ వర్ధంతిని పురస్కరించుకొని, జిల్లా కేంద్రంలోనీ 60 ఫీట్ల రోడ్డు నందు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఎంసిపిఐయు సూర్యాపేట జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో అయన మాట్లాడుతూ భీమిరెడ్డి నరసింహారెడ్డి భూమి,భుక్తి, పేద ప్రజల విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించారనీ కొనియాడారు.శ్రీరాం సాగర్ రెండవ దశకు భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు నామకరణం చేయాలని హైదరాబాదులోని ట్యాంక్ బండ్ మీద భీమిరెడ్డి విగ్రహాన్ని నెలకొల్పాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా నాయకులు మోరపాక ఉగ్రయ్య లింగంపల్లి రాజు ఓంకార్ బుల్లె ఎల్లమ్మ ఏపూరి సోమన్న, మీసాల సైదులు కార్యకర్తలు నాయకులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాలి



**నాగర్కర్నూల్ జిల్లా, ఊర్కొండ మే 09 మన సాక్షి**

మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి గెలుపు కోసం ఊరుకొండ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్ సభకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలు యువకులు. భారీ సంఖ్యలో తరలివచ్చిన మండల ప్రజానీకం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన మహబూబ్నగర్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి. ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నెం జీవన్ రెడ్డి.ఈ సందర్భంగా ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణకు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అందరు కలసి కాంగ్రెస్ ను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ న్యాయం చేసేందుకు కట్టుబడి ఉందని అందుకోసం మహబూబ్నగర్ ఎంపీ అభ్యర్థి, చల్లా వంశి చంద్ రెడ్డి కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగానే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ విజయకేతనం ఎగరేస్తున్న నేపథ్యంలో అత్యంత భారీ మెజార్టీతో మహబూబ్నగర్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి గారిని పార్లమెంటుకు పంపాల్సిన బాధ్యతను ప్రతి కాంగ్రెస్ అభిమాని,కార్యకర్త నాయకులు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరిన బిఆర్ఎస్. ఈ కార్యక్రమంలో, రాష్ట్ర జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# కదం తొక్కిన గులాబీ నాయకుల దళం..!

## హెూరాహెూరీగా బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

**వేములపల్లి,మే 09, మన సాక్షి:**



పార్లమెంట్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపే లక్ష్యంగా మండలంలోని రావులపెంట గ్రామంలో ఎంపిటిసి నంద్యాల శ్రీరాం రెడ్డి స్థానిక నేతలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా చేశారు.ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత 420 హామీలను ప్రజలకు వివరిస్తూ....కారు గుర్తుకు ఓటు వేసి కంచర్ల కృష్ణా రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ తరి సైదులు, నాయకులు శీలం జగన్, వంగాల సంజీవ చారి, వెంకన్న, కత్తుల సైదులు, శ్రీను, సైదులు,ముక్క శీను, పురాణపు సైదులు, శీలం సందీప్, మట్టయ్య, పిల్లి సైదులు,నాగుల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్తోనే అభివృద్ధి సాధ్యం :



**నేలకొండపల్లి, మే 9 మన సాక్షి :**

కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని అన్నారు. మండల కేంద్రంలోని పలు వార్డులలో గురువారం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....బీఆర్ఎస్, బీజెపీ పార్టీలు ప్రజలను మరోమారు మోసం చేసేందుకు వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే అనేక పధకాలు అమలు చేసిన ఘనత దక్కిందని అన్నారు. ఇచ్చిన హామీలను ఖచ్చితంగా అమలు చేస్తుందని అన్నారు. మాయమాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మూడు లక్షల కు పైగా మెజార్టీతో గెలవటం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయినవీన్, పగిడికత్తుల సుదర్శన్, -కోడిరెక్కల వినోద్, కడియాల నరేష్, శ్రీకాంత్, ఆదిత్య. శివ, గణేష్, రోషన్, జెర్రిపోతుల బాబి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల మద్దతు కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డికే

**సూర్యాపేట,మే 09,మన సాక్షి:**



కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం కోసం ప్రత్యేకంగా రూపొందించిన మేనిఫెస్టోతో సూర్యాపేటకు ఎంతో లాభం చేకూరానుందని టి పి సి సి లీగల్ మానవ హక్కులు సమాచార హక్కు చట్ట విభాగం సూర్యాపేట జిల్లా చైర్మన్ నూకల సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో న్యాయవాది మారపాక వెంకన్న నివాసంలో కాంగ్రెస్, మిత్రపక్షాలు, ఇతర న్యాయవాదులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ రూపొందించిన మేనిఫెస్టోలో హైదరాబాద్ నుంచి విజయవాడకు స్పీడ్ రైలు సూర్యాపేట మీదుగా నడపనుందని దీంతో సూర్యాపేట జిల్లా ప్రజలు ఆర్థికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారన్నారు. అలాగే సుప్రీంకోర్టు బెంచ్ ని కూడా ఇక్కడ ఏర్పాటు చేస్తామని ప్రకటించడం హర్షినియమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో రాజ్యాంగం పరిరక్షించబడిందని అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే ఎస్సీ ఎస్టీ బీసీ అట్టడుగు వర్గాల రిజర్వేషన్లు పోతాయని అన్నారు. బిజెపితో దేశానికి ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని అన్నారు. మనుధర్మంతో మతతత్వాన్ని ప్రోత్సహించే బీజేపీ నుంచి దేశాన్ని రక్షించేందుకు న్యాయవాదులుగా మేమంతా బాధ్యత తీసుకొని కాంగ్రెస్ నల్లగొండ పార్లమెంటు అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డికి మద్దతు పలుకుతున్నట్లు తెలిపారు. ఆయన గెలుపు కోసం విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్యం చేసి రఘువీరారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో న్యాయవాదులు టేకులపల్లి శ్రీనివాస్ రావు, సీనపల్లి సోమేశ్వర్, గుంటూరు మధు, పోలేబోయిన నరసయ్య యాదవ్, పోలే బోయిన నరేష్ పిళ్ళై, మారపాక వెంకన్న, మంగు నాయక్, కోక రంజిత్ కుమార్, పసల బాలరాజు, అనంతుల సందీప్, ఇట్టమల్ల శ్రీనివాస్, కోణం రఘురామయ్య, ఎండి కాలేద్ అహ్మద్, గొబ్బి నవీన్ కుమార్, ఎండి ఫరీద్, దోరేపల్లి రమేష్, బి వెంకటరత్నం, కట్ట సుధాకర్, పత్తిపాక రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకే మద్దతు

## తెలంగాణ మాదిగ హక్కుల దండోరా

**నల్లగొండ, మే 09 ,మన సాక్షి:**




ఈ పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకే తాము మద్దతు తెలుపుతున్నట్లు మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు మొండి కత్తి లింగన్న మాదిగ తెలిపారు. గురువారం మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని 17 పార్లమెంట్ నియోజకవర్గంలలో బిఆర్ఎస్ పార్టీకి తమ మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. మాదిగ జాతి మొత్తం కారు గుర్తుకు ఓటు వేసి బి ఆర్ ఎస్ గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ దళితులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని దళితుల అభ్యున్నతికి ఆర్థిక అభివృద్ధి కోసం దళిత బంధు ప్రవేశపెట్టిన కేసీఆర్ కు టిఆర్ఎస్ పార్టీకే తమ మద్దతు ఉంటుందన్నారు.కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలను ఇచ్చి మోసం చేసిందని బిజెపి వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాట తప్పిందని అందుకే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ను బిజెపిని నమ్మి మోసపోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీలకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని నల్లగొండ పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి కారు గుర్తు మీద ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు,జిల్లా యువసేన నాయకులు జిల్లా నరేందర్, వింజమూరు వెంకన్న,సూర్యాపేట ఇన్చార్జి పేర్ల చంద్రయ్య,సీనియర్ నాయకులు నకిరేకంటి కృష్ణ, మిర్యాలగూడ యువసేన నాయకులు బంగారయ్య,కొమ్ము కోటయ్య,తదితర తెలంగాణ మాదిగ హక్కుల దండోరా నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీ వలసలు..



**దుబ్బాక, మే 09, మనసాక్షి :**

దుబ్బాక మండలం రాజక్కపేట గ్రామంలో 200 మంది యాదవ సంఘం సభ్యులు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పద్మారెడ్డి ఆధ్వర్యంలో, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల వద్ద కాంగ్రెస్ ప్రచారం

**ధర్మపురి ,మే 09,మన సాక్షి**



ధర్మపురి నియోజక వర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో గురువారం ఉపాధి హామీ కూలీల వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు . కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ఎమ్మెల్యే గడ్డం వివేక్ పాల్గొని,ఈ సందర్భంగా వారు ఉపాధి హామీ కూలీలను కలిసి పెద్దపెల్లి ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి గా గడ్డం వంశి ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యవర్గ సభ్యులు ఉమ్మడి వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి గ్రామ అధ్యక్షులు బిసగోని సత్యం గౌడ్, ఎంపిటిసి సభ్యులు గొల్లపల్లి శ్రీజ మల్లేశం భూమయ్య శంకరయ్య సురేష్ బిసగోని తిరుపతి బిసగోని అంజి బిసగోని రాజు ద్యావ మహిపాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## క్యామ మల్లేష్ గెలవాలని ప్రత్యేక పూజలు

**అర్వపల్లి,మే 09,మన సాక్షి:**



భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ విజయం సాధించాలని మండల పరిధిలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం స్థానిక జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రచారం ప్రారంభించారు. పార్లమెంటులో తెలంగాణ వాణి వినిపించాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మ శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు, నరేష్, రాజలింగం, పెద్దలు, పుట్ట వెంకన్న, మల్లేశం, దాసరి ఉషయ్య, ఈదుల భరత్, పరమేశ్వరులు, సాయిని లక్ష్మణ్, బింగి మధు, పులిచెర్ల సంపత్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

### జిల్లా నాయకులు మాస భాస్కర్

**చింతపల్లి,మే 09,మన సాక్షి:**



ప్రజా సంక్షేమ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులుమాస భాస్కర్ అన్నారు. గురువారం చింతపల్లి మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర్ నగర్, గొడకొండ్ల గ్రామంలో నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూర్ రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేస్తూ ఓటర్లను కలుసుకొని కాంగ్రెస్ పార్టీ అస్తం గుర్తుపై ఓటు వేయాలని మహిళలను అభ్యర్థిస్తున్నారు. దేవరకొండ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఎంపిగా రఘువీర్ రెడ్డి అన్నను చింతపల్లి మండలం నుండి పదివేల కు పైగా మెజార్టీఅందించాలన్నారు. ఇండియా కూటమేనని ప్రధానిగా యువ నాయకులు రాహుల్ గాంధీకావడం ఖాయమన్నారు. ప్రజాసంక్షేమాభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు పథకాలు ప్రతి ఒక్క నిరుపేదకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. దేవరకొండ నియోజకవర్గం సాగునీటితో సస్యశ్యామలం కావాలంటే పెద్దలు జానారెడ్డి, కుమారుడు ఎంపీగా రఘువీర్ రెడ్డి అన్నను గెలిపించుకోని సమస్యలను పరిష్కరించుకుందామన్నారు. ఈ నెల 13న జరిగే ఓటింగ్ లో ప్రతి ఒక్కరు పాల్గొని ఎంపీ రఘుర్ రెడ్డికి అతిపెద్ద మెజార్టీ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొందూరు భవాని పవన్ కుమార్, అంగిరేకుల శ్రీకాంత్,మండల ఓ బీసీ సెల్ నాయకులు ముడిగ మల్లేష్ యాదవ్,బెదరకోట భాస్కర్, జంగయ్య, ఏం డి ఖలీల్, చంటి శేఖర్, వీరమల్ల శ్రీను రామిన్ నగేష్, ఎండి నయుం, తదితరులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదివి మెరిసిన ఆణిముత్యాలు

**అర్వపల్లి,మే 09,మన సాక్షి:**



మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ వెంకట్రావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించి అవార్డు అందజేశారు. మండల కేంద్రానికి చెందిన మేకల శోభ ,నాగరాజు, ల కూతురు మహేశ్వరి మరియు చన్నబోయిన ఉపేంద్ర కూతురు, పల్లవి, పదికి పది మార్కులు సాధించి మండల వ్యాప్తంగా మొదటి ర్యాంకులో పాస్ అయినట్లు మండల విద్యాధికారి బి బాల నాయక్ తెలిపారు, వీరిని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చిగుర్ల నరసయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు లింగాల రవికుమార్, మధుకర్ ఆధ్వర్యంలో సన్మానించారు, జిల్లావ్యాప్తంగా పాఠశాలకు మంచి పేరు తెచ్చినందుకు అభినందించారు, అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన కుంకుడు పాల, రేణుక రవీందర్, చిన్న కూతురు హిమబిందు పదికి పది మార్కులతో మొదటి స్థానంలో విజయ సాధించినట్లు తెలిపారు. హిమబిందును జిల్లా కలెక్టర్ వెంకట్రావు సన్మానించి అవార్డు అందజేశారు.

## కేంద్రంలో ఎన్డీఏ కూటమి ఖాయం

### ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గాదరి జంగయ్య

**చింతపల్లి,మే 09,మన సాక్షి:**




కేంద్రంలో మూడవసారి ఎన్డీఏ అధికారంలోకి రావడం ఖాయమని భారత ప్రధాన మంత్రిగా మరోసారి నరేంద్ర మోడీ అధికారం చేపట్టడం ఖాయం మని బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు గాదరి జంగయ్య, జిల్లా నాయకులు గుర్రం వెంకటరమణలు అన్నారు. గురువారం చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడు, విరాట్ నగర్, సమైక్య నగర్, గొల్లపల్లి గ్రామంలో బిజెపి బూత్ కమిటీల తో నల్లగొండ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపును కాక్షిస్తూ ఇంటింటా ముమ్మర ప్రచార కార్యక్రమాన్నిచేపట్టారు. భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ఎన్నో అభివృద్ధి పథకాలు చేపట్టి ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని ముందు వరుసలో ఉంచారన్నారు. కాంగ్రెస్ పాలకులను దేశ ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బి ఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను పార్లమెంట్ ఎన్నికల తర్వాత అమలు చేస్తారో లేదో అనే పరిస్థితి ప్రజల్లో వ్యక్తం అవుతుంది. నల్లగొండ జిల్లా మరింత అభివృద్ధి చెందాలంటే ఎంపీ అభ్యర్థిగా బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా ఇంటింటా ప్రచారం నిర్వహించి ఓటను బిజెపి పార్టీకి వేయాలని మహిళలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, శ్రీను, వెంకన్న,, మల్లేష్, రాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పాలనను ప్రజలు కోరుకుంటున్నారు

### రఘునందన్ రావు గెలుపు ఖాయం-బిజెపి అధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి

**గజ్వేల్,మర్కుక్,మే,09,మనసాక్షి**



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో బిజెపి నాయకులు ఉపాధి కూలీల వద్ద ప్రచారం నిర్వహించారు.మన దేశం అన్ని దేశాలను వెనక్కు నెట్టి అగ్రస్థానంలో నిలిపేందుకు దేశంలో బిజెపి ప్రభుత్వం కృషి చేస్తున్నారని మర్కుక్ మండల బిజెపి అధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి అన్నారు. మర్కుక్ మండల కేంద్రంలోని ఉపాధి హామీ పని వద్ద పార్టీ అధ్యక్షులు బిజెపి పార్టీ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతో బిజెపి నాయకులు మాట్లాడుతూ గత పది ఏళ్లుగా నరేంద్ర మోది చేసిన అభివృద్ధిని చూసి బిజెపి అభ్యర్థి రఘునందన్ రావును గెలిపించాలని అన్నారు.దేశంలో మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించి బ్యాలెట్ నమూనా తో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు స్థానాన్ని గ్రామస్తులకు ఉపాధి హామీ కూలీలకు సూచించారు.ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూసేలా గడిచిన 10 సంవత్సరాల్లో మోది దేశాన్ని ఊహించని రీతిలో ప్రపంచ దేశాలకు పరిచయం చేశారని అన్నారు.మండలంలోని ఏ గ్రామానికి వెళ్లిన దేశంలో మోదిని తప్పకుండా గెలిపించుకుందామని ఈసారి రఘునందన్ రావుకు ఓటు వేస్తామని అనడం సంతోషకరంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం కాంగ్రెస్ దేశ ప్రజలను ఇంకా మోసం చేయడానికి తప్ప అభివృద్ధి చేయడానికి ప్రయత్నించట్లేదని కాంగ్రెస్ మేనిఫెస్టో,కాంగ్రెస్ నాయకుల ప్రసంగాలు వింటే ఆ విషయం అర్థమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ మాజీ అధ్యక్షుడు రమేష్ గుప్తా,కృష్ణమూర్తి, మండల సోషల్ మీడియా కన్వీనర్ కిషోర్ రెడ్డి,బూత్ అధ్యక్షులు రాజన్నగారి శ్రీకాంత్ రెడ్డి,బూత్ అధ్యక్షులు క్రాంతి కుమార్,సంతోష్ కుమార్, తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడపగడపకు వైసిపి నాయకుల ప్రచారం

**రామసముద్రం మే 9 మనసాక్షి**





మండలకేంద్రం లోని దిగువ పేట లో భాస్కర్ గౌడ్, సి హెచ్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అలాగే చెంబకూరు కాప్పల్లె పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన గ్రామ పంచాయతీ అభివృద్ధి కమిటీ చైర్మన్ జీకే చంద్ర,మరియు వైసీపీ సీనియర్ నాయకులు సి హెచ్ రామచంద్రారెడ్డి, భాస్కర్ గౌడ్ వారు మాట్లాడుతూ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ఎంపీ అభ్యర్థి మిథున్ రె డ్డి మరియు నిసార్ అహ్మద్ ను ఓట్లు వేసి అఖండ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఓటు వేయించి మిథున్ రెడ్డిని మరియు నిసార్ అహ్మద్ ను భారీమెజారిటీ తో గెలిపించాలని కోరారు.జగనన్న ప్రభుత్వం లో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు, పక్క రాష్ట్రలైన తెలంగాణ, కర్ణాటక లో కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉన్నాఉచిత హామీలు ఇచ్చి వారు చేతులు ఎత్తేశారని పెన్షన్ సరిగ్గా ఇవ్వాలేదని,గృహ లక్ష్మి పథకం, ఫ్రీకరెంట్ అని చెప్పిరోజుకు5గంటలు ఇస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు చెప్పే సూపర్ సిక్స్ పథకాలు కూడా అమలు చేయరని 2019లో కూడ ఉచిత పథకాలు మెనూఫెస్టోలో పెట్టి డ్వాక్రా రుణాలు మాఫీ, మీరు బ్యాంకు లో పెట్టిన బంగారు మీ ఇంటికి బంగారు రావాలంటే, జాబు రావాలంటే చంద్రబాబు రావాలి అన్నారు,తీరా సిఎం అయ్యాక హామీలన్నీ చెత్త కుప్పలో పడేసారు, ఇప్పుడు అవే మాటలు చంద్రబాబు చెప్పే భూ టకపు మాటలు నమ్మి మోసపోకండన్నారు. మహిళలంటే చంద్రబాబు చిన్న చూపు అని ఏపీ హోం మంత్రి పై పచ్చ పార్టీ నాయకులు దాడి చేయడం అమానుషం అని అన్నారు, అప్పుడు వనజాక్షి పై దాడి, టిడిపి పార్టీ అధినేత చంద్రబాబు ఎస్సి కులంలో పుట్టాలని కోరుకుంటారా అనే వ్యక్తి దళితులకు మేలు చేస్తారా అని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి నా ఎస్సి నా బిసి, ఎస్టీ,మైనార్టీ అంటారన్నారు.అదే జగనన్న ప్రభుత్వం మెనూఫెస్టో లో చెప్పిన పథకాలు అమలుచేసిన భారత దేశం లోనే ఏకైక ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.ప్రచారంలో పాల్గొన్నా నాయకులు,జడ్పీటీసీ రామచంద్రారెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు భాస్కర్ గౌడు, వాల్మీకి మండలఅధ్యక్షులు దొడ్డిపల్లె ఆనంద,దర్శన్ గౌడ్, ఎంపిటీసీ మస్తాన్, తిప్పరాజు, ఉపసర్పంచ్ టపాల మస్తాన్,ఎంపిటీసీ విశ్వనాథ్ రెడ్డి,జీకే చంద్ర,హైదర్ సాబ్,బండ్ల ప్రభాకర్, జింకలశీన,రాజన్న, షాంషీర్,ఉదయ్, గొల్లపల్లె నాగరాజ, హైదర్ సాబ్ చికెన్ బాబు, మహ్మద్, మహబూబ్ బాషా, బాబా ఆరీఫ్, షాఖత్, చంద్రశేఖర్(ఆజాద్), చంద్ర, మార్కెట్ కమిటీ మెంబెర్ కృష్ణప్ప,కొమ్ము నారాయణ స్వామి, చింతల మంజునాథ్,రెడ్డెప్ప,శంకర్ నాయుడు,రామకృష్ణ భాస్కరయాదవ్,మోహన్ కుమార్ నాయుడు వెంకటరమణ,గోవింద్ చిన్నరాయప్ప, శ్రీరామప్ప, నాగరాజ,మెకానిక్ వెంకటేష్, బాబాజాన్,నారాయణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెసిఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయండి



**గజ్వేల్,మర్కుక్,మే,09,మనసాక్షి**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్ద బిఆర్ఎస్ అభివృద్ధి పనులను వివరిస్తూ కరపత్రాలు పంచుతూ ఎంపీపీ పాండు గౌడ్ ప్రచారం నిర్వహించారు.ఉపాధి హామీ వద్ద పనిచేస్తూ కూలీల మన్నన పొందుతు ఎంపీపీ పాండు గౌడ్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని కూలీలతో ముచ్చటించారు.అనంతరం ఉపాధి హామీ వద్ద మాట్లాడుతూ ఈనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థివెంకట్రామిరెడ్డిని గెలిపించుకొని 100 కోట్ల ట్రస్ట్ పేరుతో మెదక్ ను మరింత అభివృద్ధి చేసుకుందామని మరియు నిరుద్యోగ యువతకు నియోజకవర్గాల్లో కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసుకొని ఉద్యోగ నైపుణ్యత అవకాశాలు కల్పించుకునేలా చేసుకుందామని అన్నారు. ప్రచారం వద్ద బ్యాలెట్ నమూనాను మరియు బ్యాలెట్ లో బిఆర్ఎస్ స్థానాన్ని వివరిస్తూ ప్రచారం చేశారు.అనంతరంఎన్నికలకు మరో మూడు రోజుల సమయం మాత్రమే ఉందని మరింత ఉత్సాహంతో ప్రచారం కొనసాగించాలని గ్రామ కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు మ్యకల కనకయ్య ముదిరాజ్,గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్, బిఆర్ఎస్ నాయకులు పిట్ల సత్యనారాయణ,మాజీ ఎంపిటిసి రాజేష్ గౌడ్,చెక్కల రాములు,చెక్కల చంద్రం, దుర్గా ప్రసాద్ గౌడ్,జుట్టు సుధాకర్,చెక్కల కరుణాకర్ సిలివెరి శ్రీనివాస్ గౌడ్,అంబు గౌడ్,సోమ వెంకటేశం,ఎడెల్లి మల్లేశం,మేకల శ్రీనివాస్,చిన్న బోయిని లక్ష్మణ్,బాలస్వామి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటు వేద్దాం

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు " కత్తి "

**దుబ్బాక, మే 09, మనసాక్షి :**



దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వేంకట్రామ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి గురువారం టిఆర్ఎఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ దుబ్బాక మున్సిపల్ పరిధిలోని 7వ వార్డ్ కౌన్సిలర్ దివిటి కనకయ్య, 8వ వార్డ్ కౌన్సిలర్ దుబ్బాక బాలకృష్ణ, 9వ వార్డ్ కౌన్సిలర్ బత్తుల స్వామిల తో కలిసి 7,8,9 వార్డులలో ఇంటింట ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మెదక్ గడ్డపై గులాబీ జెండాను ఎగురవేయాలని, మెతుకు సీమ గడ్డ టిఆర్ఎస్ కు అడ్డా అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి చామల గెలుపుకై ఇంటింటి ప్రచారం

**అర్వపల్లి,మే 09,మన సాక్షి:**




చామల కిరణ్ కుమార్ రెడ్డి పార్లమెంట్ సభ్యుడిగా విజయ సాధించాలని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఇంటింటికి ప్రచారాన్ని ప్రారంభించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారలో కి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని యువజన కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు వేర్పుల రమేష్ ముదిరాజ్ అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మందుల శామ్యూల్, తో పాటు పార్లమెంటు సభ్యుడుగా చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయో సాధిస్తే అభివృద్ధి లో అగ్రగామిగా ఉంటుందని అన్నారు. ఆరూ గ్యారెంటీలతోపాటు రెండు లక్షల రుణమాఫీ పండించిన పంటలకు బోనస్ ఇచ్చేందుకు రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల రాంబాబు, భైరబోయిన మహారాజు, అల్వాల వెంకటస్వామి, సాయి ని మనోహర్, మేడి సంపత్, పోతరాజు శ్రీనివాస్, అశోక్, మధు, మల్లయ్య, సత్తయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు ఈద కోటి ముదిరాజ్, బుచ్చిబాబు, మామిడి శ్రీనివాస్, బింగి శ్రీకాంత్, బైరబోయిన వేణుగోపాల్, నాగేష్, కుమారి నరేష్ పాల్గొన్నారు.

## కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపుకై ఎన్నికల ప్రచారం

### హస్తం గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలి



**మిర్యాలగూడ టౌన్, మే 09, మన సాక్షి:**

పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సంక్షేమ పథకాలు అందుతాయని మిర్యాలగూడ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్ అన్నారు. గురువారం పట్టణంలోని రాంనగర్ 33 వ వార్డులో డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ... ఈనెల 13 న జరగనున్న ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి రఘువీర్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ సికిందర్, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మంగాపురం గ్రామంలో పగులు మాత్రమే వెలిగే విద్యుత్ దీపాలు.....!

**నేలకొండపల్లి, మే 9మన సాక్షి :**

నేలకొండపల్లి మండల కేంద్రంలోని మంగాపురం గ్రామంలో పట్టపగలు మాత్రమే వెలిగే విద్యుత్ దీపాలు, చీకటైతే మాత్రం కనిపించవు, విద్యుత్ స్తంభంపై 24 గంటలు బల్బులు వెలుగుతూ ఉన్న పట్టించుకునే నాధుడు కరువయ్యారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 24 గంటల విద్యుత్ సరఫరా... స్తంభాల పై మాత్రం వెలుగుతూ ఉంటుంది. అవి చీకటి పని పడితే మాత్రం వెలగవు... గ్రామంలో పలు వీధుల్లో వీధి బల్బులు రాకపోవడంతో పలువురు అసహన వ్యక్తం చేస్తున్నారు. మన సాక్షి రిపోర్టర్ వివరణ అడగ కనీసం స్పందించని గ్రామ కార్యదర్శి ఇకనైనా అధికారులు స్పందించి వీధి బలుపులు వెలిగేల చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన బిజెపి, బిఆర్ఎస్

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే9,(మన సాక్షి)**



చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామంలో కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేందర్ రావుకు మద్దతుగా కాంగ్రెస్ శ్రేణులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది ఏళ్ల పాటు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీలు ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయన్నారు. కార్యక్రమంలో కాట్నపల్లి, మల్లన్నపల్లె, సాంబయ్యపల్లె, కోనేరుపల్లె గ్రామాల ప్రజలతో పాటు మండల నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## 13 న అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు విద్యాసంస్థలకు సెలవు

- జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

**నల్లగొండ, మే 09,మన సాక్షి:**

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పార్లమెంటు ఎన్నికల పోలింగ్ రోజైన ఈ నెల 13వ తేదీన అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ కార్యాలయాలు, సంస్థలకు నెగోషియబుల్ చట్టం 1881 కింద నల్గొండ జిల్లా అంతటా చెల్లింపు (పెయిడ్ హాలిడే) సెలవు దినంగా ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా పార్లమెంటు ఎన్నికల నిర్వహణకై పోలింగ్ కేంద్రాలుగా వినియోగిస్తున్న విద్యా సంస్థలు, కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల్లో ఎన్నికల పోలింగ్ ఏర్పాట్ల నిమిత్తంఈ నెల 12వ తేదీ సైతం సెలవుదినంగా ప్రకటిస్తున్నట్లు ఆమె తెలిపారు.

## కుందూరు రఘువీర్ రెడ్డి ఘన విజయం ఖాయం

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్నం కైలాస్ నేత

**మిర్యాలగూడ టౌన్, మే 09, మన సాక్షి:**



నల్లగొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి విజయం ఖాయమైందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత ధీమా వ్యక్తం చేశారు. గురువారం మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 29,30,31,32 వార్డులలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 150 రోజుల్లో 5 గ్యారెంటీలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రజలను,రైతులను, నిరుద్యోగులను, మహిళలను, మోసం చేసిన బిఆర్ఎస్, బిజెపి ఓటమి తప్పదని ఆయన అన్నారు. దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం తథ్యమని, రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని తెలిపారు. మాజీ మంత్రి జానారెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేసిన ప్రజా సేవలే రఘువీర్ రెడ్డి కి తోడు పడతాయని, ఐదు లక్షల మెజార్టీతో విజయం సాధిస్తారని ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చిలుకూరి బాలకృష్ణ, జావీద్, దేశిడి శేఖర్ రెడ్డి,ఆలగడప గిరిదర్, గాదె రవీందర్ రెడ్డి, సోమదేవి, కట్ల నాగరాజు, పసుపులేటి శేఖర్, రంజిత్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి పై అహంకార పూరిత విమర్శలు సహించం.

### నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షాద్ నగర్ రోడ్ షో

**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, మే 09, మనసాక్షి :**




తెలంగాణలో కోట్లాది మంది ప్రజల అభిమానాన్ని చూరగొని రాష్ట్ర ముఖ్యమంత్రిగా పేద ప్రజలకు అండగా ప్రజా పాలన చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అహంకార పూరితంగా విమర్శలు చేస్తూ వ్యక్తిగత దూషణలు చేస్తున్న బిజెపి పార్లమెంటు అభ్యర్థి డీకే అరుణను గ్రామాల్లో తిరుగనివ్వమని తరిమికొడతామంటూ షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ హెచ్చరించింది. నిన్న జరిగిన డీకే అరుణ ఎంపీ నవనీత్ కౌర్ రోడ్డు షో సందర్భంగా వారు మాట్లాడిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ నేతలు ధ్వజమెత్తారు. ఒక దశలో డీకే అరుణపై కూడా కాంగ్రెస్ నాయకులు నోటికి పని చెప్పారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆదివాసి గిరిజన కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ పి. రఘునాయక్, పిసిసి సభ్యులు మహమ్మద్ అలీఖాన్ బాబర్, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సీనియర్ నేత ఖాదర్ గోరీ మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి రమేష్ గౌడ్ అందె మోహన్ అజ్మత్ బాబా జయప్రకాష్ నారాయణ మనోహర్ గౌడ్ తదితరులు మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునాయక్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై వ్యక్తిగత దూషణలకు దిగిన డీకే అరుణ ఇది గద్వాల సంస్థానం అనుకుంటున్నారని విమర్శించారు. షాద్ నగర్ పర్యటనలో గద్వాల దొరసాని డీకే అరుణ తన ఇష్ట రాజ్యంగా విమర్శలు చేసి వెళ్లడం ఆమె సంస్కారానికి సరికాదని హితవు పలికారు.

**నేడు రేవంత్ రెడ్డి రోడ్ షో**

శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ చౌరస్తాకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.
సాయంత్రం ఐదు గంటలకు దాదాపు 20 వేల మందితో భారీ ఎత్తున రోడ్డు షో కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్లమెంటు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

# అందరూ కలిసి కట్టుగా పనిచేయాలి

### చేవెళ్ల నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జి భీమ్ భరత్

**శంకర్‌పల్లి: మే 09: (మన సాక్షి):**



కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని చేవెళ్ల నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జి భీమ్ భరత్ అన్నారు. గురువారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శంకర్‌పల్లి మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు 3వ వార్డులో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. 11వ వార్డుకు చెందిన వివిధ పార్టీల నాయకులు స్థానిక కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్ ఆధ్వర్యంలో భీమ్ భరత్ సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ భీమ్ భరత్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో భీమ్ భరత్ మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ని లక్ష మెజారిటీ తో గెలిపించుకోవాలన్నారు. కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు వుంటుందనీ, అలాగే కొత్త, పాత తేడా లేకుండా ప్రతి ఒక్కరూ సమ స్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్రంలో ఐదు నెలల కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు ఆకర్షితులై బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు హస్తం గూటికి చేరుతున్నారు. మీ అందరిని కాపాడుకునే బాధ్యత మాది అని భరోసా ఇచ్చారు. భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని, బిజెపికి గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కష్టపడే ప్రతి కార్యకర్తకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సైనికుని వలె కష్టపడి పనిచేసి సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యుడు సత్యనారాయణ రెడ్డి, పిసిసి సెక్రెటరీ ఉదయ్ మోహన్ రెడ్డి, మండల, మున్సిపల్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, ప్రకాష్, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, ఐ ఎన్ టియుసి జనరల్ సెక్రెటరీ షేరి అనంత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్లు చంద్రమౌళి, నాయకులు తౌఫిక్, కృష్ణారెడ్డి, యాదయ్య గౌడ్, ప్రశాంత్ కుమార్, నసీరుద్దీన్ పెంటయ్య, మహబూబ్ హుస్సేన్, ప్రసాద్ రెడ్డి, మోహన్ రెడ్డి, మున్సిపల్, మండల నాయకులు పాల్గొన్నారు.



## కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపే లక్ష్యం

-అత్తాపూర్ డివిజన్ లో బిజెపి ఇంటింటి ప్రచారం

**రాజేంద్రనగర్ మే9, మనసాక్షి:**

చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని బిజెపి నేతలు పేర్కొన్నారు. గురువారం అత్తాపూర్ హైదరాగూడలో బూత్ నంబర్ 207, 208 బూతులలో ఓటర్ స్లిప్స్ పంచుతూ, డమ్మీ ఈవీఎంలతో ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ఇంటింటికి కరపత్రాలు అందజేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నేతలు మాట్లాడుతూ... మోడీ చేసిన దేశ సేవ గురించి చెప్తూ ఈ పోరాటం దేశభక్తులకు దేశ విద్రోహులకు జరిగే పోరాటమని ప్రతి ఒక్కరూ బిజెపికి ఓటు వేసి చేవెళ్ల బిజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ఎంపీ గా కేంద్రంలో నరేంద్రమోడీని మూడోసారి ప్రధాని చేయాలని అన్నారు. అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందాలంటే అది బిజెపి పార్టీలోనే సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, జయానంద రెడ్డి, శ్రీకాంత్ చారి శివ భరత్, రాకేష్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.



## జ్ఞానేశ్వర్ ను గెలిపించండి

మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కావలి గోపాల్

**శంకర్‌పల్లి: మే 09: (మన సాక్షి)**

చేవెళ్ల పార్లమెంటునియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రంగంలోఉన్న బీసీ ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని శంకర్‌పల్లి మండల పార్టీ అధ్యక్షుడు కావలి గోపాల్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండల పరిధి కొండకల్ గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించి ఓట్లను అడిగారు. అనంతరం కావలి గోపాల్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ చైర్మన్ గా ఈ ప్రాంతంతో ఎనలేని అనుబంధం ఉన్న కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ పాపారావు, గ్రామ అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్, ఎంపీటీసీ బద్దం సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు శ్రీకాంత్, నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ నవీన్ రెడ్డి, ఉప సర్పంచ్ భూపాల్, మండల ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ మర్రివాగు రాజు, నాయకులు గోవర్ధన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రామచంద్రారెడ్డి, మల్లారెడ్డి, చందు, సత్యనారాయణ, రవి, ఆనంద్, లక్ష్మణ్, భాస్కర్ రెడ్డి, లింగం ముదిరాజ్, నర్సింలు, రవీందర్, బి రవి, మల్లేష్, రమేష్, వినయ్ పాల్గొన్నారు.

## భీమిరెడ్డి నరసింహారెడ్డి 16వ వర్ధంతి వేడుకలు

**అర్వపల్లి,మే 09,మన సాక్షి:**



తెలంగాణ సాయుధ పోరాట సూర్యుడు కామ్రేడ్ రెడ్డి నరసింహారెడ్డి ఆశయ సాధనకు కట్టుబడి పని చేస్తామని ఎం సిపిఐ రాష్ట్ర నాయకులు ఈదుర వీర పాపయ్య అన్నారు.గురువారం మండల కేంద్రంలో బి.యన్.రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు చేసి నివాళులర్పించారు. మిర్యాలగూడ పార్లమెంట్ సభ్యుడిగా పనిచేస్తున్నప్పుడు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కోసం పార్లమెంటులో కొట్లాడి సాధించిన ఘనత బియ న్ రెడ్డి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన నాయకుడు భక్తుల వెంకన్న, సామాజిక తెలంగాణ ఉద్యమకారుడు, దడిపల్లి వెంకట్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుడిపల్లి సోమిరెడ్డి, ఉప్పర నరసయ్య,, లింగయ్య, దర్శనపు రమేష్, ఎస్.కె నజీర్ పాల్గొన్నారు

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు...!

- కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి

**వేములపల్లి, మే 09, మన సాక్షి:**



రావులపెంట మాజీ సర్పంచ్ దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.గురువారం మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డిలు సమక్షంలో 200 మంది అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. మొదటగా గ్రామం నుంచి పెద్ద ఎత్తున మిర్యాలగూడ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మర్రి ఏలియాస్, మద్దుల రవి, బుట్ట లింగయ్య, శీలం సైదులు,వల్లపుదాసు శాస్త్రి, అనంతరెడ్డి,మర్రి ఆనందం, నల్లమేకల నరసయ్య, మూసి పురుషోత్తం,మసూదన్ రెడ్డి, శీలం ఉషయ్య, వీరయ్య, సైదులు, రాంబాబు, నాగరాజు,శీను,ఆదిత్య, జానీ, సతీష్, అనిల్, దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి, సాయి, జెన్ను, నవీన్, రమేష్, జానకి రాములు, చీమల సైదులు, అంజయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ బిడ్డ కాంగ్రెస్ కు ఓటు వేయొద్దు

**జగిత్యాల జిల్లా ప్రతినిధి,మే9,(మన సాక్షి)**



జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ బిజెపి నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించి.ముఖ్య అతిథులుగా ఎంఎస్పి ,ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం మాదిగ,సురుగు శ్రీను (జగన్ )మాదిగ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత లోక్ సభ ఎన్నికల్లో మాదిగలకు ఒక్క స్థానం కూడా కేటాయించని కాంగ్రెస్ పార్టీకి మాదిగల ఓట్లు అడిగే అర్హత లేదు అని, ఆత్మగౌరవం ఉన్న ఏ మాదిగ బిడ్డ కాంగ్రెస్ కు ఓటు వేయొద్దని అన్నారు. అలాగేపది ఏళ్లు రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ అన్ని రంగాల్లో మాదిగలను ఘోరంగా అణచివేసే ప్రయత్నం చేశాడని అన్నారు. పదేళ్లు మంత్రివర్గంలో మాదిగలకు అవకాశం ఇవ్వని కేసీఆర్ ను నమ్మి మాదిగలు ఎవరు బిఆర్ఎస్ కు ఓటు వేయొద్దని అన్నారు.మాదిగల చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే బాధ్యతను తీసుకున్న నరేంద్ర మోడీకి అండగా నిలబడాల్సిన బాధ్యత మాదిగ ప్రజల మీద ఉన్నదని అన్నారు. బిజెపి ప్రస్తుత లోక్ సభ ఎన్నికల్లో మాదిగలకు రెండు స్థానాలు కేటాయించి అలాగే ఉప ఎన్నిక జరుగుతున్న కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ టికెట్ కూడా మాదిగలకు కేటాయించి వంద శాతం ప్రాతినిధ్యం కల్పించిందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాట్లా భూచ్చన్న పద్మశాలి జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ బీజేపీ నాయకులు గోపిడి శ్రీను ఎర్ర లక్ష్మి , రాజు, మహేష్, శంకర్,రాజు,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ తోనే దేశ అభివృద్ధి సాధ్యం

అందోలు జోగిపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం..



**అందోలు, మే 09, మనసాక్షి :**

కాంగ్రెస్ పార్టీతోనే ఈ దేశ అభివృద్ధి సాధ్యమని బీజేపీ పదేళ్ల పాలనతో మరోసారి రుజువైందని మున్సిపల్ కౌన్సిలర్లు ఎస్ సురేందర్ గౌడ్, ఆకుల చిట్టిబాబు అన్నారు. గురువారం అందోలు జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 15, 17 వార్డులలో కౌన్సిలర్ లు, కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

**మోడీ దేవుడి గుళ్లను నమ్ముకుంటే కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్ముకుందన్నారు.**

జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ ను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీతోనే ఈ దేశ అభివృద్ధి సాధ్యమని బీజేపీ పదేళ్ల పాలనతో మరోసారి రుజువైందని.. అన్నారు. జరుగుతున్న పార్లమెంటు ఎన్నికలు పేదల కోసం పోట్లాడే రాహుల్ గాంధీకి, బడా వ్యాపారులకు ప్రజా ధనాన్ని దోచిపెట్టే నరేంద్ర మోడీకి మధ్య జరుగుతున్న ఎన్నికలుగా వారు అభివర్ణించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కార్ కు ఓటు వేసి రాహుల్ గాంధీకి తోడుగా పార్లమెంట్‌కు పంపాలని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రంగ సురేష్, దుర్గేష్, చందర్, కోఆప్షన్ సభ్యుడు అల్లె శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ పిట్ల లక్ష్మన్, మాజీ ఎంపీటీసీ డీజీ వెంకటేశ్, మాజీ వార్డు సభ్యుడు పి.ప్రవీణ్‌కుమార్‌లు పాల్గొన్నారు. మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెండ్యాల రాములు, కోఆప్షన్ సభ్యుడు గోహేర్అలీ, కాంగ్రెస్ నాయకులు చిట్యాల మధు, గుర్రం కృష్ణ, ఎస్‌సీ సెల్ నాయకులు తుడుం యాదయ్య, సత్తయ్య, మురళీ మైనార్టీ నాయకులు,అలీ అబ్బాస్, రజక సంఘం నాయకులు రవిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ ఫలితాల్లో శ్రీవాణిశ్రీ విద్యార్థిని ప్రతిభ

**మదనపల్లె టౌన్, మే 09, మన సాక్షి:**



పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షా ఫలితాల్లో శ్రీవాణిశ్రీ కోచింగ్ సెంటర్ విద్యార్థిని వి.లక్ష్మి మంచి మార్కులతో ఉత్తమ ప్రతిభ కనపరిచి, రాష్ట్రస్థాయిలో 183వ ర్యాంకుతో పాటుగా మదనపల్లె డివిజన్‌లో అగ్రస్థానంలో నిలిచిందని డైరెక్టర్ శ్రీధర్ తెలిపారు. గురువారం పట్టణంలోని నీరుగట్టువారిపల్లె గాలిమెషిన్ దగ్గర, సంగీత్ మొబైల్స్ పక్కన శ్రీవాణిశ్రీ కోచింగ్ సెంటర్‌లో విద్యార్థిని వి.లక్ష్మిని అభినందిస్తూ, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ... 12 ఏళ్లుగా పదోతరగతి, ఇంటర్, ఇతర తరగతుల విద్యార్థులకు పాలిటెక్నిక్, ఏపీఆర్‌జేసీ పరీక్షలు హాజరయ్యే విద్యార్థులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో కోచింగ్ ఇస్తూ ఉత్తమ ఫలితాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. ఎప్పటిలాగే ఈ ఏడాది పాలిటెక్నిక్ ఫలితాల్లో శ్రీవాణిశ్రీ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో విజయకేతనం ఎగురవేస్తున్నారన్నారు. వారిలో వి.లక్ష్మి పాలిటెక్నిక్ పరీక్షల్లో 120 కి 114 మార్కులతో రాష్ట్రస్థాయిలో 183వ ర్యాంకు సాధించిందన్నారు. అన్నమయ్యజిల్లా, మదనపల్లె డివిజన్‌లో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని వి.లక్ష్మి, ఆమె తల్లిదండ్రులకు తమ కోచింగ్ సెంటర్ తరపున అభినందనలు తెలుపుతున్నామన్నారు.

# అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

## - ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి,మే 09,మన సాక్షి:**



రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం చింతపల్లి మండల పరిధిలోని గొడకొండ్ల గ్రామంలో ముమ్మర ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్నర్ పాయింట్ రచ్చబండ వద్ద ఏర్పాటు చేసిన సభలో కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడారు. కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని యువనేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని వారు పేర్కొన్నారు. దేశంలో బిజెపి ని , రాష్ట్రంలో బి ఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరన్నారు. గత పది ఏళ్ల కాలంలోకేంద్ర ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రానికి వరగబెట్టింది శూన్యం అన్నారు. వేలాదిమంది విద్యార్థులు బలిదానాలతో ఏర్పడిన తెలంగాణను నిలువు దోపిడీ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ 10 సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని అదొగతి. పాలు చేశారన్నారు. మన దేవరకొండ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించేందుకు, ముఖ్యంగా సాగునీటి సమస్య పైననే మన అందరి పోరాటం అన్నారు. అందుకోసం నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి అయిన కుందూరు రఘువీర్ రెడ్డిని మనమందరం కలిసి అత్యధిక మెజార్టీతో లక్షకు పైగా మెజార్టీ అందించి మన దేవరకొండ నియోజకవర్గం సత్తాను చాటుకుందామన్నారు. నల్లగొండ చరిత్రలోనే పార్లమెంట్ అభ్యర్థిగా కుందుర్ రఘువీర్ రెడ్డి అన్నకు అఖండ విజయం అందించి ఎస్ ఎల్ బి సి, డిండి ఎత్తిపోతల పథకాలను వారితో మనం పూర్తి చేయించుకుందాం అన్నారు. మనకు విధాలుగా ఆదుకునేందుకు దేవరకొండ ప్రాంతాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు సీనియర్ నాయకులు కొండూరు జానా రెడ్డి మనకు ఎప్పుడూ అండదండగా ఉంటారన్నారు. అందుకోసం ఈనెల 13న ప్రతి ఒక్కరూ మన నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి అయిన కొందరు రఘువీరరెడ్డికి హస్తం గుర్తుపై ఓటు వేసి చింతపల్లి మండలంలో నన్ను ఏ విధంగా ఆదరించారో అంతకు రెండింతలుగా మెజార్టీ అందించి మన సత్తా చాటుకుందామన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన ఆమె ప్రకారం ఆగస్టు తర్వాత రెండు లక్షల రూపాయల వరకు రైతుల రుణమాఫీని చేయడం ఖాయమన్నారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి హస్తం గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం ఊరే లక్ష్మణ్ అంగిరేకుల గోపాల్ జిల్లా నాయకులు మాస భాస్కర్, అంగిరేకుల గోవర్ధన్, మద్దెల కృష్ణ గౌడ్, పాలకూర కృష్ణ, మోడిగ మల్లేష్ యాదవ్, అంగిరేకుల శ్రీకాంత్, ఎండి ఖలీల్, ఎండి మజహార్ అలీ బేగ్ బాషా, కొడుదుటి జంగయ్య, బెదరకోట భాస్కర్, జంగయ్య, అంగిరేకుల సత్యనారాయణ, రాజు, శివ, వెంకటయ్య చంటి శేఖర్ ఎండి మదర్ , ఎండి నయూమ్ మాజీ సర్పంచ్లు ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రచారం

**కొండ మల్లేపల్లి, మే 09, మన సాక్షి:**



కొండ మల్లేపల్లి మండలం పరిధిలోని కొండ మల్లేపల్లి, చిన్న అడిసర్లపల్లి, చింతకుంట్ల, రామవత్ తండా లలో నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర రెడ్డి గెలుపుకై కొండ మల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ముమ్మర ప్రచారం చేస్తున్నారు. కార్యకర్తలు అందరూ కూడా ప్రతి ఇంటికి వెళ్లి హస్తం గుర్తుపైన ఓటు వేసి భారీ మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి ని గెలిపించాలి అని వారు కోరుతున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, నల్గొండ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. గత పదేళ్లుగా రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించాయని పెరిగిన ధరలతో సామాన్యులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఊట్కూరి వేమాన్ రెడ్డి, జడ్పీటీసీ సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి, ఎంపీటీసీ జాగటి సుమలత భాస్కర్, పట్టణ అధ్యక్షుడు యం.డి. ఖైసర్ ఖాన్, మాజీ సర్పంచ్ లు అందుగుల ముత్యాలు, శ్రీనివాస్ గౌడ్, శ్రీరాములు, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూడవత్ మంగ్య నాయక్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ వార్డ్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు విస్తృత ప్రచారం

**అనంతగిరి మే 09,మన సాక్షి:**



నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర పౌరసరఫరాలు నీటిపారుదల శాఖామాత్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ నియోజకవర్గం శాసనసభ్యురాలు నలమాద పద్మావతిరెడ్డి ఆదేశానుసారం అనంతగిరి మండలంలోని వాయిలసింగవరం వసంతాపురం త్రిపురవరం మరియు అమీనాబాద్ గ్రామాలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచారం చేస్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో కుందూరు రఘువీర్ రెడ్డిని గెలిపించాలని కోరడం జరిగింది ఇట్టి ప్రచార కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి అధ్యక్షుడు కొండపల్లి వాసు మండల ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు మండల జడ్పిటిసి కొణతం ఉమా శ్రీనివాసరెడ్డి మండల నాయకులు బుర్రా పుల్లారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ బాబూ నాయక్ సిపిఎం మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ దేగ కొండయ్య వెంపటి వెంకటేశ్వరరావు ఈదుల కృష్ణయ్య మట్టపల్లి శ్రీనివాస్ గౌడ్ మండల పార్టీ కార్యదర్శి గద్దె రామారావు కొల్లు సుబ్బారావు హనుమంతు వెంకటేశ్వర్లు త్రిపురవరం గ్రామ మాజీ సర్పంచ్ శ్రీమతిమండది వీరమ్మ రంగారెడ్డి అమీనాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆటోలో అక్రమ మద్యం రవాణా..

**అందోలు,మే 09, మనసాక్షి**



**స్పెషల్ టాస్క్ఫోర్స్ పోలీసుల దాడుల్లో మద్యం పట్టివేత...**

**సుమారు 86 లీటర్ల అక్రమ మద్యం సీజ్..**

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో టాస్క్ ఫోర్స్ అధికారులు నిర్వహించిన దాడుల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఆటోను గురువారం పట్టుకున్న ఘటన సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పరిధిలో చోటుచేసుకుంది. ఆందోల్ మండలం కన్సాన్ పల్లి గ్రామానికి చెందిన పలు వని మోహన్ కు చెందిన ఆటో నెంబర్ ఏపీ 213 వై 9178 గల వాహనంలో అక్రమంగా మద్యం తరలిస్తుండగా జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల అసాంఘీక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు ఎస్పీ ఏర్పాటు చేసిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారులు నిర్వహించిన దాడుల్లో పట్టుకున్నారు. మద్యం పుల్కల్ మండలంలో గల ఓ వైన్ షాప్ నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా (480 బాటిల్స్) 86.400 లీటర్ల అక్రమ మద్యాన్ని తరలిస్తుండగా టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు. దీంతో సదరు మద్యాన్ని స్వాధీనం చేసుకొని ఆటోను సీజ్ చేసి, విచారణ నిమిత్తం నిందితుడిని పుల్కల్ పోలీసు స్టేషన్ కు తరలించినట్లు జిల్లా ఎస్పి కార్యాలయం ప్రకటించింది.చట్టం దృష్టిలో అందరూ సమానులే అని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం,నగదు వంటి తదితర వస్తువులను సరైన ఆధారాలు లేకుండా తరలించినచో కఠిన చర్యలు తీసుకుంటామని టాస్క్ ఫోర్స్ అధికారులు ప్రకటించారు.

# ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం బిజెపి



- రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్

**సూర్యాపేట,మే 09,మన సాక్షి:**

భారతదేశ రాజ్యాంగ మౌలిక సూత్రాలు అయిన లౌకిక ప్రజాస్వామ్యం,సామాజిక న్యాయానికి పబ్లిక్ రంగ సంస్థల కు బిజెపి ప్రమాదకారిగా తయారైందని రచయిత రాజకీయ ఆర్థిక విశ్లేషకులు డాక్టర్ పరకాల ప్రభాకర్ విమర్శించారు.స్థానిక ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్లో గురువారం జరిగిన ప్రమాదంలో ప్రజాస్వామ్యం రాజ్యాంగం అనే అంశంపై జరిగిన సెమీనార్ లో ఆయన మాట్లాడుతూ భారత పౌరులపై ఒక ఉన్మాద భావోద్వేగ విషప్రయోగం చేస్తూ దేశసంపదను కొన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్న బిజెపి ని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రజావ్యతిరేక విధానాలను ప్రశించిన వారిని దేశద్రోహులుగా చిత్రిస్తున్నారు. భారత వ్యవసాయాన్ని దెబ్బ తీసే రైతు వ్యతిరేక చట్టాలను అమలు చేయొద్దు అని నిరసన తెలిపిన రైతుల పై సైన్యాన్ని ఉపయోగించి రైతులను ఉగ్రవాదులుగా ముద్ర వేస్తున్నారు. ఎలక్ట్రోరల్ బాండ్ల పేరుతో క్విడ్ ప్రోకో ద్వారా అవినీతిని చట్టబద్ధం చేశారనీ విమర్శించారు.ఇప్పటికే అప్రకటితంగా రాజ్యాంగాన్ని నీరు గరుస్తున్నారని విమర్శించారు. దేశంలో రాజ్యాంగ విలువలు రక్షించ బడాలి అంటే న్ బిజెపి నీ ఓడించాల్సిందేనని ఆయన అన్నారు.ఈ సెమినార్ లో కుంచం చంద్రకాంత్, వీరేశ్ నాయక్ లు సమన్వయ కర్తలు గా వ్యవహరించగా తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దర్మార్జున్,టి పీజాక్ నాయకులు రవి చందర్ లు ప్రసంగించారు. పలువురు ప్రజసంఘ నాయకులు డాక్టర్ లు న్యాయవాదులు పాల్గోన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు



**మఠంపల్లి,మే 09,మన సాక్షి:**

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని కొత్త దొనబండ తండా టిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు గురువారం కాంగ్రెస్ పార్టీలో మఠంపల్లి మండల అధ్యక్షుడు భూక్యా మంజీ నాయక్, మాజీ సర్పంచ్ బానోతు విజయ బాల నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో దాదాపుగా ఇరవై కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ధరావత్ చంద్రు నాయక్, బానోతు పాండు నాయక్, నాగేశ్వరరావు నాయక్, భీముడు నాయక్, రమేష్ నాయక్, బాబు, సూర్య, గోపాల్ లను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధరావత్ నవీన్ నాయక్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బానోతు బాబు నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంటిపులి శ్రీనివాస్, భాస్కర్ నాయక్,దరవతు గోవిందు, గ్రామ శాఖ అధ్యక్షుడు కిషన్ నాయక్, రామా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంగోత్ తండాలో వ్యక్తి దారుణ హత్య

**కొండమల్లేపల్లి,మే 09, మన సాక్షి:**



కొండ మల్లేపల్లి మండల పరిధిలోని ఆంగోత్ తండాలో బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆంగోత్ జగ్రు ను దారుణంగా హత్య చేశారు. వివరాల్లోకి వెళ్తే మృతుడు ఆంగోత్ జగ్రు రోజులగానే తన ఇంటి ముందు మంచం పైన పడుకున్నాడు. అయితే అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు మరణయుధాలతో వచ్చి మృతుడి తలమీద బలంగా కొట్టగా మృతుడి తల పగిలి మెదడు బయటకి వచ్చి అక్కడిక్కడే చనిపోయాడు. మృతుడి భార్య బుజ్జి పిర్యాదు మేరకు సీఐ ధనుంజయ కేసు నమోదు చేసి హత్య చేసిన వ్యక్తులను పట్టుకొనుటకు ఐడి పార్టీ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

# మాజి జెడ్పిటిసి పద్మ గోవింద్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

**వేములపల్లి,మే 09,మన సాక్షి:**



వేములపల్లి మండలంలోని తిమ్మారెడ్డి గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పిటిసి ఇరగ దిండ్ల. పద్మ గోవింద్ , మండల నాయకులు ఇరగదిండ్ల రాజు, వల్లదాస్ వెంకటయ్య, తండు కోటేష్, తండు వెంకన్న, ఇరగ దిండ్ల శ్రీనివాస్, మేకల చలపతి రెడ్డి, చిర్ర వెంకటేశ్వర్లు ఉపసర్పంచి, ఓంగురి వెంకటయ్య, వల్లదాసు సైదులు, కుక్క మూడి సుధాకర్ ,పుట్టల వినోద్ , రాజు, చెవుల సైదులు,అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సమక్షంలో ఈ సందర్భంగా కుందూరు జానారెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దేశ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మేకల రాంరెడ్డి, కత్తుల పున్నయ్య, పొదల గంగాధర్ , మేకల మల్లారెడ్డి, జూలకంటి శ్రీను, కుక్క మూడి తిరుపతయ్య, వల్లదాసు వెంకన్న, వీరయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపుకై ఇంటింటి ప్రచారం

**దేవరకొండ,మే 09,మనసాక్షి :**



దేవరకొండ పట్టణంలోని మూడో వార్డులో గురువారం రోజున ఉదయం దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదేశాల మేరకు నల్లగొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘు వీర్ రెడ్డి ని హస్తం గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో దేవరకొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు యూనుస్ గారు ,నల్గొండ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఉమెర్ ఖాసిం,సయ్యద్ ఫయాజ్, కొమ్మనమోని శివ, గెలమోని శ్రీను, అంకురి రాజేష్ ,మహమ్మద్ యూసుఫ్, తదితరు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోదనెల్లి గ్రామ శివారు అడవిలోనీ టేకు చెట్లకు రక్షణ లేదు.

ఫారెస్టు అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే టేకు చెట్లు నరికివేతకు గురి అవుతున్నాయి.

**చర్ల, మే09,మనసాక్షి:**



చర్ల మండల పరిధిలోని బోదనెల్లి గ్రామ శివారు అటవి ప్రాంతాన్ని గురువారం సి పి ఐ యం ఎల్ మాస్ లైన్ పార్టీ నాయకత్వం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ కార్యదర్శి కొండా కౌశిక్ మాట్లాడుతూ మండలం లోని బోధనెల్లి గ్రామ చివారులోని అటవీ ప్రాంతంలో టేకు చెట్లు విచ్చలవిడిగా గొడ్డలి వేటుకు గురైయ్యాయని ఆయన తెలిపారు.బోధనెల్లి గ్రామ చివారు అటవీ ప్రాంతానికి రక్షణ లేదని ఫారెస్టు అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే టేకు చెట్లు నరికివేతకు గురి అవుతున్నాయని పార్టీ కార్యదర్శి కొండా కౌశిక్ అన్నారు.సంబంధిత అధికారులు తక్షణమే ఇట్టి విషయమై విచారణ జరిపి టేకు చెట్లను నరికిన సదరు వ్యక్తులపై ఆయా సబంధికులపై చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.విధులను సక్రమంగా పాఠించని సంబంధిత బీట్ అధికారిని తక్షణమే సస్పెండ్ చెయ్యాలని అన్నారు మండలంలో ఉన్న మిగిలిన బీటుల పరిస్థితి కూడా ఇలాగే ఉందేమో అనే అనుమానం వ్యక్తం అవుతుంది మండల పరిధిలోని అన్ని బీటులో పర్యటించి క్షేత్ర స్థాయిలోనీ పరిస్థితిని పరిశీలించి వాస్తవాలను తెలుసుకునీ ప్రజలకు ఉన్నత అధికారులకు తెలుపుతాం అని అన్నారు లూటీ అవ్వుతున్న ప్రజా సంపధనను కాపాడాలని ఆయన అధికారులని డిమాండ్ చేశారు.లేని ఎడల ప్రజా సంపధను లూటీ కాకుండా కాపాడడం కోసం ఉద్యమ బాట పట్టడం ఖాయమని హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే వారికి సముచితమైన స్థానం

## తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



**సూర్యాపేట,మే 09,మనసాక్షి:**

కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే వారికి భవిష్యత్తులో సముచితమైన స్థానం లభిస్తుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని వారి నివాసంలో బిఆర్ ఎస్ పార్టీ నుండి డాక్టర్ ఊర రామ్మూర్తి గాయత్రితో పాటు వారి ఆధ్వర్యంలో 250మంది కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి కండువాలు కప్పి ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తును మార్చే ఎన్నికలు వచ్చాయని నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక%శీ% మెజార్టీతో గెలిపించాలని కోరారు.రాష్ట్రంలో 14 నుండి 15 లోక్ సభ స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమన్నారు.ఇచ్చిన ప్రతి హామీని తక్కువ సమయంలోనే అమలు చేసిన చరిత్ర కాంగ్రెస్ దే అని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ 10 లక్షల బీమా, సబ్సిడీ మీద గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందజేశామని గుర్తు చేశారు.ఇప్పటివరకు 30 వేల ఉద్యోగాలను కల్పించిన చరిత్ర కాంగ్రెస్ కే దక్కింది అన్నారు. ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అర్హులైన వారికి రేషన్ కార్డులు పింఛన్లు అందజేసేలా చర్యలు తీసుకోవడంలో విఫలమైందని ఆరోపించారు. సూర్యాపేట ప్రాంతాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నిమ్మల వెంకన్న, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గాయం కర్ణాకర్ రెడ్డి, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బొల్లెద్దు వినయ్, కౌన్సిలర్ లు షఫీ ఉల్లా,వెలుగు వెంకన్న,ఎడ్ల గంగా భవాని వీరమల్లు, నామ అరుణ,గట్టు శ్రీనివాస్,వల్దాస్ దేవేందర్,యాట వెంకన్న, జ్యోతి కరుణాకర్, లింగా నాయక్, తండు శ్రీనివాస్, సాజిద్ ఖాన్, బైరబోయిన శ్రీనివాస్, బొజ్జ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి



**నూగురు వెంకటాపురం , మే 9, మనసాక్షి :**

వెంకటాపురం మండలంలో గురువారం రోజున బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు హాజరయ్యారు.ప్రధాన మెయిన్ సెంటర్లో గడప గడపకి బిఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ, కరపత్రాలు పంచుతూ, వెంకటాపురం కేంద్రంలోని వ్యాపారావేతలందరిని కలిసి ప్రతి ఒక్క షాప్ కి వెళ్లి మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోతి కవితని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మీ ఓటు కారు గుర్తుకే వేయాలని ప్రతి ఒక్కరిని కలుస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు చేసిందని ప్రజలకు తెలియజేస్తూ అన్నారు. ఇటువంటి చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేస్తే రాష్ట్రం రావణ కాష్టంలా మారిపోతుందని సూచించారు. కాంగ్రెస్ పార్టీని సిత్తు సిత్తుగా ఓడించి బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొడవర్తి నరసింహమూర్తి, మండల అధ్యక్షులు గంప లిరాంబాబు, ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్, బిఆర్ఎస్.. మండల అధికార ప్రతినిధి దామోదర్, ఉద్యమ నాయకుడు సిడేం రవికుమార్,మాజీ సర్పంచులు అట్టం సత్యనారాయణ, పూనేం శ్రీదేవి, పూజారి ఆదిలక్ష్మి, సూరిబాబు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముడుంబా శ్రీనివాస్, వేల్పూర్ లక్ష్మీనారాయణ, జాగర శివాజీ యాదవ్, జక్కుల సమ్మయ్య, శాంతమూర్తి యాదవ్, చిట్టెం రవి, గడ్డం వివేక్, ముడుంబా సాయి, మండల మహిళా అధ్యక్షురాలు పెనుమత్స మాధురి, మాజీ అధ్యక్షురాలు జానకమ్మ, కృపావతి, జి నాగేశ్వరరావు, మాంతయ్య, బెగా సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న వైసిపీ

## - గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ జి చంద్రశేఖర్



**రామసముద్రం,మే 09,మన సాక్షి:**

చెంబకూరు గ్రామపంచాయతీలోని పలు గ్రామాలలో గురువారం పంచాయతీ అభివృద్ధి కమిటీ చైర్మన్ చంద్రశేఖర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో ప్రతి గడపగడపకు తిరుగుతూ జగన్ కోసం సిద్ధం స్టిక్కర్లను ప్రతి ఇంటికి అతికించి, జగనన్న స్టార్ క్యాంపెనర్ అవ్వడానికి 9612096120 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వాలని, ఈవీఎంలలో ఓటు ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్ కు,ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి ఏ విధంగా వేయాలో తెలియజేశారు. మరియు చంద్రశేఖర్,పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి జగనన్న సంక్షేమ క్యాలెండర్లను పంచుతూ జగనన్న 5 సంవత్సరాల పాలనలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని, అవినీతి దళారీ వ్యవస్థలేని ప్రభుత్వాన్ని తీసుకువచ్చారని, అంతేకాకుండా మీ ఇంట్లో జగనన్న వల్ల మంచి జరిగి ఉంటేనే ఓటు వేయండి అన్న ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. మరియు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో పెత్తందారుల రాజ్యం నడిచిందని, జగనన్న పాలనలో సామాన్య మానవులకు కూడా న్యాయం జరిగిందని అన్నారు. కూటమి ద్వారా కుట్ర రాజకీయాలతో, మోసాలతో మభ్యపెడుతున్న వారిని నమ్మద్దని అన్నారు. మరియు మన జగనన్న పాలనలో ప్రతి ఒక్కరూ స్టార్ క్యాంపెయినర్లేనని అన్నారు.మళ్ళీ ముఖ్యమంత్రి గా జగనన్ననే గెలిపించాలని అన్నారు.ఎమ్మెల్యే అభ్యర్థిగా నిసార్ అహ్మద్ కు, ఎంపీ అభ్యర్థిగాపెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హైదర్, రాజన్న, వెంకటరమణ, వాసు, మంజు వాటర్ మ్యాన్, హరి,లక్ష్మీపతి, వేణు, అలోక్,కదిరప్ప, మనోహర్, జగదీష్ ,అజయ్ ,నరేష్,వెంకటరమణ,ఆది,వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ బయలుదేరిన గులాబి బాస్

**గజ్వేల్,మర్కుక్,మే,09,మనసాక్షి**




కరీంనగర్ బిఆర్ఎస్ లోక్ సభ అభ్యర్థి వినోద్ కుమార్ గెలుపు కు మద్దతుగా ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రం నుండి
రోడ్ షో కు బయలుదేరిన గులాబీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి తన వ్యవసాయ క్షేత్రం నుండి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కెసిఆర్ దత్తత గ్రామమైన ఎర్రవల్లి మీదుగా కరీంనగర్ రోడ్ షో కు బయలుదేరారు.ఎర్రవల్లి గ్రామ బిఆర్ఎస్ ముఖ్య నేతల ఆధ్వర్యంలో గ్రామ మహిళలు మంగళ హారతులు ఇస్తూ ఘనంగా స్వాగతం పలికారు.గుమ్మడికాయలతో దిష్టి తీసి గులాబీ అధినేతను ఘనంగా సాగనంపారు. కార్యక్రమం అనంతరం బిఆర్ఎస్ పార్టీ ప్రచార రథమైన బస్సులో కరీంనగర్ కు బయలుదేరారు.కరీంనగర్ రోడ్ షో మీటింగ్ లో కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు.భారీ మెజారిటీతో బిఆర్ఎస్ లోక్ సభ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిందిగా రాష్ట్ర ప్రజలను కోరారు.

# విద్యాబోధనలో గుణాత్మక మార్పులు తెచ్చాం

## జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.




**సూర్యాపేట మే 09,మనసాక్షి:**

విద్యతోనే ప్రగతని విద్యార్థులకు గుణాత్మకమైన విద్యానందించి జిల్లాలో మంచి ఫలితాలు సాధించామని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో పదో తరగతి ఫలితాల్లో 10/10 జి.పి.ఏ సాధించిన ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థుల సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదిలో ప్రత్యేక తరగతులు చేపట్టి నాణ్యమైన విద్యానందించామని, పది పరీక్షలు పకడ్బందీగా చేపట్టామని అన్నారు. ప్రభుత్వ లక్ష్యం ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత పొందాలన్నదే లక్ష్యం కాగా ఆదిశగా ముందస్తు ప్రణాళికతో విద్యాబోధనలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని ముఖ్యంగా మండల స్థాయి కమిటీలు, జిల్లా స్థాయి ప్రత్యేక అధికారులను నియమించి అన్ని పాఠశాలల్లో విద్యాబోధన విధానాన్ని మరింత మెరుగు పరిచామని అన్నారు. జిల్లాలో అన్ని పాఠశాలలు, వసతి గృహాల్లో మెరుగైన సదుపాయాలు కల్పించడం జరిగిందని, పది ఉత్తీర్ణత విద్యార్థులు తొలి మెట్టు గా గుర్తు పెట్టుకోవాలని అన్నారు. జిల్లాలో 354 మంది విద్యార్థులు 10 /10 జి.పి.ఏ సాధించడం అంటే సాధారణ విషయం కాదని ప్రభుత్వ పాఠశాలలో ముమ్ముందు ఇదే తరహాలో ఉత్తీర్ణత శాతం సాధించాలంటే ఉపాధ్యాయులు సమిష్టి కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో జిల్లా 6 వ స్థానాల్లో నిలిచిందని ముమ్ముందు రోజుల్లో మొదటి స్థానంలో నిలిచేలా విద్యార్థులకు గుణాత్మక విద్యానందించాలని సూచించారు. జిల్లాలో విద్యార్థులకు మెరుగైన విద్య కోసం 480 కేంద్రాల్లో ఇన్స్పెక్షన్ చేయించాలని విద్యార్థులు మొదటి, రెండో స్థానాలకు చేరుకున్నారని వివరించారు. నేను కూడా గ్రామీణ ప్రాంతం రైతు కుటుంబం నుండి రావడం జరిగిందని ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో విద్యాబోధన జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సూర్యాపేట డివిజన్ పరిధిలో మంచి మార్కులు సాధించిన 193 మంది విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో మెమోంటో, శాలువలతో ఘనంగా సన్మానించారు. తదుపరి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన విద్యాశాఖ అధికారి అశోక్ కు ఈ సందర్భంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏ. డి. శైలజా, మండల విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం..!

## -బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేఆర్ భీమసేన



**దుబ్బాక, మే 09, మనసాక్షి**

రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి పార్టీకి 400 స్థానాలు వస్తే రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్లు తొలగిస్తామని మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేసి దళిత బహుజనులను చట్టసభలకు దూరం చేయాలని కుట్రతో బిజెపి ఎన్నికలలో పోటీ చేస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేఆర్ భీమసేన అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేడ్కర్ రాజ్యాంగం రాయకముందు ఈ దేశంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీలను మనుషులుగా చూడలేదని బడి గుడిలోకి రానీయకుండా అంటరానితనం పాటించడం జరిగిందన్నారు. రాజ్యాంగం ద్వారా సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజలకు రిజర్వేషన్లు, హక్కులు, చట్టాలు కల్పించబడ్డాయన్నారు. ఆ రిజర్వేషన్ల సహకారంతోనే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు చట్టసభలలో ప్రాతినిత్యం వయిస్తున్నారన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ మనువాద సిద్ధాంతం ప్రకారం చాతుర్వర్ణ, నిచ్చెనమెట్ల వ్యవస్థను పునరుద్ధరించాలని కుట్ర చేస్తున్నారు. కార్యక్రమంలో తొగుట కోఆప్షన్ సభ్యులు కలిమోద్దీన్, బీఆర్ఎస్ నాయకులు ఆస బాబు, జక్కుల రాజు, చింతకింది మంజూర్ తదితరులు పాల్గొన్నారు.

# బల్క్ రాజకీయ ఎస్ఎంఎస్ లపై నిషేధం

## - జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

**నల్లగొండ. మే 9 .మనసాక్షి.**



ఈనెల 11వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు రాజకీయ పరమైన బల్క్ ఎస్ ఎం ఎస్ ల పై నిషేధం ఉంటుందని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరి చందన ఒక ప్రకటనలో తెలిపారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ముగిసే 48 గంటల ముందు నుండి పోటీలో ఉన్న అభ్యర్థులు గాని,రాజకీయ పార్టీలు గానీ ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్ లు ఇవ్వకూడదని ,ఒకవేళ ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి బల్క్ ఎస్ఎంఎస్ లు పంపించినట్లయితే చట్ట రీత్యా ఎన్నికల నిబంధనల మేరకు తగు చర్య తీసుకోబడుతుందని తెలిపారు. ఈ విషయాన్ని పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఆయా రాజకీయ పార్టీలు, అలాగే మొబైల్ సర్వీస్ ప్రొవైడర్లు సైతం దృష్టిలో ఉంచుకొని 11వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్ లు ఇవ్వవద్దని కోరారు.

# చామలకు మద్దతుగా ఎన్ఎస్ యుఐ నాయకుల ప్రచారం

**అర్వపల్లి,మే 09,మన సాక్షి:**



భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు, ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు మండల వ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తున్నారు .గురువారం మండల పరిధిలోని కాసర్ల పహాడ్, తిమ్మాపురం జాజిరెడ్డిగూడెం లో ప్రచారం నిర్వహించారు. ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్ వారి ఆదేశాలతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కొండగడుపుల ప్రవీణ్ కుమార్, వద్దిగండ్ల బన్నీ, బొల్లం లింగస్వామి, మనోజ్, మచ్చ నాగార్జున, కోట మూర్తి శ్రీకాంత్, యుగంధర్, సురేష్, దుర్గయ్య, మహేష్, చిరంజీవి, సురేష్, శ్రీధర్, వేముల ఉపేందర్, రాజేష్ పాల్గొన్నారు

## బర్కం యాదయ్య కు డాక్టరేట్

... హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు..

**రంగారెడ్డి జిల్లా, మాడ్గుల, మే 09 : మన సాక్షి :**



రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం నాగిల్ల గ్రామానికి చెందిన బర్కం యాదయ్యకు అరుదైన డాక్టరేట్ అవార్డు లభించింది. మండలంలోని నాగిల్ల గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన బర్కం యాదయ్య చిన్ననాటి నుండి ఎంతో కష్టపడి ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి అంచలంచెలుగా ఎదుగుతూ హైదరాబాదులోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పి హెచ్ డి విద్యాభ్యాసం చేసి తనకు ఇష్టమైన కోర్సులో చక్కని ప్రతిభను చాటి డాక్టరేట్ అవార్డుకు ఎంపికయ్యారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కామర్స్ విభాగంలో భారత దేశ ఫార్మా కంపెనీల పనితీరు - మదింపు పైన ప్రొఫెసర్ వి. అప్పారావు పర్యవేక్షణలో యాదయ్య రీసెర్చ్ పూర్తి చేశారు. ఈ విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచిన యాదయ్యకు డాక్టరేట్ అవార్డు లభించింది. డాక్టరేట్ పట్టా పొందిన బర్కం యాదయ్య నాగిల్ల గ్రామంలో మొదటి వ్యక్తి కావడంతో రంగారెడ్డి జిల్లాలోని విద్యావంతులతో పాటు స్వంత గ్రామమైన నాగిల్ల గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

## ఐదు గ్యారంటీలు అమలు చేసిన కాంగ్రెస్

**- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటస్వామి గౌడ్**

**దుబ్బాక, మే 09, మనసాక్షి :**



పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా దుబ్బాక నియోజకవర్గంలోనీ అక్బర్ పేట భూంపల్లి మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ని గెలిపించాలని చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్,టెలికాం బోర్డ్ మెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు వెలుపుల యాదగిరి ముదిరాజ్, వెలుపుల నాగరాజు, వేల్పుల దుర్గయ్య, పెద్దోళ్ల ఎల్లయ్య, పెద్దోళ్ళ అంజయ్య, గోపరి రమేష్, పొట్టేళ్ల పరుశరాములు, పొట్టేళ్ల స్వామి, గోపరి బాలయ్య, గడ్డం చంద్రయ్య, గడ్డం శ్రీను, నీలా అంజయ్య, గోపరి చంద్రయ్య, వెలుపుల కనకరాజు, గోపరి కిష్టయ్య, అందోల్ సాయిలు, గోషిక రామయ్య, అందులో ఎల్లయ్య, పొట్టేల దుర్గయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

## బిజెపి అధికారంలోకి రావడం ఖాయం

మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

**నాచారం,మే09,మన సాక్షి**



బిజెపి అధికారం లోకి రావడం ఖాయం అని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి అన్నారు. నాచారం డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్ కాలనీలో మల్కాజ్గిరి లో పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ మద్దతుగా మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి, బూత్ కో ఆర్డినేటర్ పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ మాజీ శాసన సభ్యులు బేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని మరోసారి మోదీ రాగానే అవుతాదని అన్నారు. రాష్ట్రం లో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను, గ్యారెంటీలను అమలు చేయలేదన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని ఆయన అన్నారు. మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఆయన ప్రజలకు వివరించారు. బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని, బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. పద్మారెడ్డి, రవీందర్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు మల్కా ప్రకాష్,మోహన్ రెడ్డి, బూత్ కో ఆర్డినేటర్ లు యోగేశ్వర్ రెడ్డి, గోపి, బూత్ అధ్యక్షులు క్రాంతి కుమార్, వెంకట్ నాయక్, అనిత రెడ్డి, మంజుల వాణి, కాలనీ వాసులు, స్థానికులు, బిజెపి అభిమానులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమలు కానీ హామీలతో కాంగ్రెస్ మోసం.



**అందోలు, మే 09, మనసాక్షి:**

అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని, మళ్లీ దొంగ హామీలతో వస్తున్న ఆ పార్టీని తరిమికొట్టాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు శేరి మాణిక్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాదగౌడ్, పార్టీ అధ్యక్షుడు బి. గజేందర్ రెడ్డి అన్నారు. గురువారం అందోలు మండలంలోని కన్సాన్ పల్లి తో పాటు ఆయా గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో అనేక సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటిలో సంతోషం వెల్లివిరిసిందని తెలిపారు. కానీ, కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు.

నిర్ణయాలతో ఆటో డ్రైవర్ల జీవితాలు రోడ్డున పడ్డాయని ఆవేదన చెందారు. పంటలు ఎండిపోయి రైతులు చనిపోయినా.. ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నా ప్రభుత్వం పట్టించుకన్న పాపాన పోలేదని ధ్వజమెత్తారు. ప్రజలను మోసం చేసిన ఊరుకునేదిలేదని స్పష్టం చేశారు. అబద్ధాలతో గద్దెనెక్కిన ఆ పార్టీని మరోసారి నమ్మి మోసపోవద్దని, ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.రైతులు, మహిళలు, యువకులను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్కే దక్కిందన్నారు.సాధ్యం కానీ హా మీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేసి, పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లు అడగాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయంగా తీసుకువచ్చిన రైతుబంధు పథకం నేటికీ అందలేదన్నారు .హామీలు అమలు కావాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చెంద్రయ్య,నాయకులు సంగమేశ్వర్, క్రిష్ణ, ప్రభు, ఆసిఫ్, పోచయ్య, నాగేష్, రాజు, సత్తయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గెలుపుకు ప్రచారం

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 9 మనసాక్షి**



మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపునకు స్థానిక కార్పొరేటర్ మేకల సునీతరాము యాదవ్ ఆధ్వర్యంలో ఐన్ నగర్, ఉత్తమ్ నగర్, ఏకలవ్య నగర్ లలో పాదయాత్ర నిర్వహిస్తూ ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచార నిర్వహించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ మోసపూరిత పథకాలను ప్రజలు గ్రహిస్తున్నారు. మళ్లీ బిఆర్ఎస్ పార్టీ కావాలని కోరుకుంటున్నారని అన్నారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం మనందరం నిరంతరం కృషి చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, నాయకురాలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 30 మంది యువకులు బిజెపిలో చేరిక

మాజీ రాజ్యసభ సభ్యుడు నారాయణ్ లాల్ పంచారియా

**శంకర్‌పల్లి: మే 09: (మన సాక్షి):**



పార్టీలకు అతీతంగా చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని మాజీ రాజ్యసభ సభ్యుడు నారాయణ్ లాల్ పంచారియా అన్నారు. గురువారం శంకర్‌పల్లి మున్సిపాల్టీ 14వ వార్డుకు చెందిన వై సతీష్ రెడ్డి, బి హేమంత్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన 30 మంది యువకులు మాజీ ఎంపీ నారాయణ్ లాల్ పంచారియా, ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం సమక్షంలో బిజెపిలో చేరారు. పార్టీలో చేరిన యువకులందరికీ మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, కెఎస్ రత్నంలు పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాజీ ఎంపీ నారాయణ్ లాల్ పంచారియా, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం లు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల లొ పార్టీలకు అతీతంగా బీజేపీ అభ్యర్థి కొండ విశ్వశ్వర్ రెడ్డి ని గెలిపించాలని అన్నారు.

వై సతీష్ రెడ్డి, బి ప్రశాంత్ రెడ్డి లు మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ హ్యాట్రిక్ కొట్టడం తధ్యం అన్నారు. అదే స్ఫూర్తితో కొత్త పాత అనే భేదం లేకుండా పనిచేసి చేవెళ్ల గడ్డపై కాషాయం జెండా ఎగరవేస్తామని భరోసా ఇచ్చారు. కొండ విశ్వేశ్వర్ రెడ్డిని రెండు లక్షల భారీ మెజార్టీతో గెలిపించి రెండోసారి పార్లమెంటుకు పంపుతామని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కిరణ్ గౌడ్, మల్లికార్జున గౌడ్, నాయకులు సుధాకర్ రెడ్డి ఉన్నారు.

# ప్రధానమంత్రి పర్యటనకు భారీ బందోబస్తు

## నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్.

**నారాయణపేట టౌన్, మే 09 మనసాక్షి :-**



నారాయణపేట జిల్లా కేంద్రంలో నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ప్రధానమంత్రి పర్యటన నేడు జిల్లా కేంద్రంలో నీ మినీ స్టేడియం గ్రౌండ్ లో బహిరంగ సభ ఉన్నందున అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నలుగురు ఎస్పీల తో పాటు అదనపు ఎస్పీ లు -04, డి.ఎస్.పి లు-09, సిఐ లు-30, ఎస్సైలు-72, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్స్ -150, పిసి లు-550, హోంగార్డ్స్ లు-200, మహిళ పోలీసులు-100, 04 రోప్ పార్టీలు, 04 టి ఎస్ ఎస్ పి ప్లాటున్స్, ట్రైనీ పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు మొత్తం 1000 మంది పోలీసు అధికారులు సిబ్బందితో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

జిల్లా కేంద్రంలోని జీపీ శెట్టి ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి జిల్లా నుండి బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు సిబ్బందికి ఎస్పీ భద్రతారమైన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా బందోబస్తు మొత్తం 11 సెక్టార్లుగా విభజించి పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశలలో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని సిబ్బందికి ఎస్పీ సూచించారు.

**ట్రాఫిక్ ఆంక్షలు విధింపు:**

ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా ఎర్ర గుట్ట హెలి ప్యాడ్ నుండి మినీ స్టేడియం గ్రౌండ్ పబ్లిక్ మీటింగ్ వెళ్లే మార్గం ఎక్లాస్పూర్ వై జంక్షన్, జీషన్ రెస్టారెంట్, పద్మజ భారత్ గ్యాస్, ఎంబి చర్చ్, పల్లవాగు వంతెన, సత్యనారాయణ చౌరస్తా మినీ స్టేడియం వరకు 2.30 గంటల నుండి 3.30 గంటల వరకు ట్రాఫిక్ నియంత్రించడం జరుగుతుంది అని మరియు 3.30 గంటల నుండి 4.30 లలో మినీ స్టేడియం గ్రౌండ్ పబ్లిక్ మీటింగ్ నర్సిరెడ్డి చౌరస్తా నుండి, అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల, బావర్చి హోటల్, పళ్ళ వాగు వంతెన, ఏ క్లాస్ పూర్ వై జంక్షన్, అయ్యప్ప స్వామి దేవాలయం, ఏలిపాడ్ వరకు ఆంక్షలు ఉంటాయని ఎస్పీ తెలిపారు. ప్రధానమంత్రి బహిరంగ సభకు వచ్చే వాహనాల పార్కింగ్ కోసం కోస్గి, మద్దూర్, దామరగిద్ద నుండి వచ్చే వాహనాలు భారం భావి వద్ద పార్కింగ్, మహబూబ్నగర్, మరికల్, ధన్వాడ నుండి వచ్చే వాహనాలకు మార్కెట్ యార్డ్ లో మరియు ఎస్ ఎల్ డిసి కాలేజీ గ్రౌండ్లో పార్కింగ్, పగిడిమర్రి, వల్లంపల్లి రూట్ నుండి వచ్చే వాహనాలను జిపి శెట్టి ఫంక్షన్ హాల్ లో వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ చిత్తరంజన్ దాస్, అదనపు ఎస్పీ లు నాగేంద్రుడు, గుణ శేఖర్, భారత్, డీఎస్పీలు మహేష్ మహేష్, శ్రీనివాసులు, సిఐ లు, ఎస్సై లు, పోలీసు సిబ్బంది

## శ్రీకృష్ణ కాలనీలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

**శేరిలింగంపల్లి (09మే )మన సాక్షి**



కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి కి మద్దతుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగాండ్ల శ్రీకృష్ణ కాలనీ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎల్. వెంకటేష్ ముదిరాజ్.అనంతరం వారు మాట్లాడుతూ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నప్పుడు ప్రజల నుంచి సానుకూల స్పందన రావడం సంతోషంగా ఉంది అన్నారు అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ లపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని తెలియజేశారు.

## బెదిరించి పొలంలో రాతి స్తంభాలు ధ్వంసం చేశారని ఫిర్యాదు

**మిర్యాలగూడ, మే9, మన సాక్షి :**



పొలంలో పాతిన రాతి స్తంభాలు ధ్వంసం చేశారని మండలంలోని తడకమళ్ళ గ్రామానికి చెందిన అలుగుబెల్లి సైదిరెడ్డి గురువారం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన వ్యవసాయ భూమి నెంబర్ 718 , 316లో ఉన్న భూమిని 2016 నుండి అన్న మేనల్లుడు రాజిరెడ్డి కౌలుకు చేస్తున్నాడని పేర్కొన్నారు. కాగా తన భూమితో ఎలాంటి సంబంధం లేని వారు పది మంది ప్రవేశించి పొలంలో ఉన్న తన మేనల్లుడు రాజిరెడ్డిని బెదిరించి రాతి స్తంభాలు ధ్వంసం చేశారని ఫిర్యాదులు పేర్కొన్నారు. తన పొలంతో ఎలాంటి సంబంధం లేని వ్యక్తులు అక్రమంగా పొలంలోకి ప్రవేశించి పాతిన స్తంభాలు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఆయన ఫిర్యాదులు కోరారు.

## చేవెళ్ల అసెంబ్లీ బీజేవైఎం కో కన్వీనర్ గా రాజశేఖర్ రెడ్డి




**శంకర్‌పల్లి: మే 09: (మన సాక్షి):** చేవెళ్ల నియోజకవర్గ అసెంబ్లీ బీజేవైఎం కో కన్వీనర్ గా శంకర్‌పల్లి మండల మహాలింగాపురం గ్రామానికి చెందిన చేకూర్త రాజశేఖర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం చేవెళ్ల అసెంబ్లీ బీజేవైఎం కన్వీనర్ అల్లాడ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చేకూర్త రాజశేఖర్ రెడ్డికి నియామక పత్రం అందజేశారు. ఆయనతో పాటు చేవెళ్ల బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శిగా మల్గారి మధుకర్ రెడ్డి, చేవెళ్ల పట్టణ బిజెపి అధ్యక్షులుగా చంద్రశేఖర్ రెడ్డి లను నియమించారు. ఈ సందర్భంగా చేకూర్త రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి, ఈ పదవిని అప్పజెప్పిన ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం, మండల, మున్సిపల్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కేశవరెడ్డి, ఆలంఖాన్ గూడ గ్రామ బీజేవైఎం అధ్యక్షుడు నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ కౌన్సిలర్



**రంగారెడ్డి జిల్లా, ఆమనగల్లు ప్రతినిధి, మే 09 మనసాక్షి:**

ఆమనగల్లు మున్సిపాలిటీలోని 9వార్డ్ కౌన్సిలర్ సోనా జయరాం బిఆర్ఎస్ పార్టీని వీడి జిల్లా గ్రంధాలయ మాజీ డైరెక్టర్ వస్తువుల జంగయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఎంపీ అభ్యర్థి మల్లు రవి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అనంత రెడ్డి, పట్టణ అధ్యక్షులు వస్పాల మానయ్య, నాయకులు కొప్పు జంగయ్య, పులి కంటి మైసయ్య, పురుషోత్తం,చిన్న మైసయ్య, విజయ్ రాథోడ్,జలాల్, షర్ఫుద్దీన్,కాలే మల్లయ్య, పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.